TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL LIBRARY
OU_204690
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T83/G97R Accession No. G.T. 172

Author [illegible]

Title [illegible] 1941

This book should be returned on or before the date last marked below.

రమేశబాబు.

(డిటెక్టివ్ నవల)

రచయిత

మండపాక గున్నేశ్వరరావు,

తాడేపల్లిగూడెం.



పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.



రాజమహేంద్రవరమున

కొండపల్లి ముద్రాక్షరశాలయందు

ము ద్రి త ము

1941



ఓం

ర మే శ బా బు.



మొదటి ప్రకరణము.



ప్ర యా ణ ము.

శుక్లపక్షపూర్ణిమయగుటచే వెన్నెల మనోహరముగా నుండెను. దినమంతయు సూర్యతేజముచే నొహోహోలాడిన ప్రజయంతయు ఆ పండు వెన్నెలయందు సౌఖ్యముగ విహరించుచుండిరి. ముద్దుపువ్వులు వెల్లివిరిసి యున్న నక్షత్రసమూహములో నుండి సుధాకరుడు గగనమండలమున దేదీప్యమానముగ నుండెను. చల్లని పిల్లవాయువెల్లెడల వీచుచుండెను. నగరమింకను మాటుమణగలేదు.

సుమారు తొమ్మిదిగంటలవుచున్నది. [illegible] శరీరమంతయు నొక శాలువచే కప్పుకొని తలకు చలినాపు ఉన్నిటోపీధరించి నొకవ్యక్తి రాజబాటంబడిపోవుచుండెను. అట్లుపోయిపోయి ఒకసౌధముముంగట నిలబడి 'రమేశబాబూ! రమేశబాబూ!' యని పిలచెను. అంత గృహము నుండి 'ఎవరువారు' అను నినాదము వినబడుటయు నిరువురువ్యక్తులు లోనికిజనుటయు జరిగెను.

లండనునగరమున విఖ్యాతికెక్కిన వైద్యులలో రమేశబాబు ఒకడు. మాతృదేశమగు బంగాళమునువీడి వైద్య, విజ్ఞానశాస్త్రముల ఉన్నతవిద్య బడయగోరి సీమకు బయలుదేరెను. స్వల్పకాలములోనే తనపరీక్షలయందు ఉత్తీర్ణుడై అటనుండి వీడిరా బుద్ధిజనింపక లండనునగరముననే వైద్యవృత్తినారంభించెను. కాలక్రమమున రమేశుడు ప్రభుత్వమునందు సాధు

మునందు మంచిపేరు సంపాదించుటేగాక కీర్తిరిఁతోఁగూడ అమితముగ ధన మార్జించెను. తరుచుగ హత్యానేరములందు, శవపరీక్షలకై ప్రభుత్వము వారిచే నాహ్వానింపబడుచుండెను. అందున రక్షకశాఖాధికారులస్నేహ మున రమేశుడు అపరాధపరిశోధనావిధానమునగూడ నేర్పరి యయ్యెను. రమేశుడుసహజపౌరుషగరి, సుందరుడు, దయార్ద్రహృదయుడు, నిర్మలమైన స్వభావముకలవాడు.

రమేశునివలె స్వదేశమువీడి కడుంగడు ధనమార్జించిన వ్యక్తి బారిస్టరు మదన్‌లాల్. వీరిరువురు యించుమించుగ ఏకవయస్కులే. ఇరువురు ఒకచోటనే కళాశాలవిద్యముగించి సీమకరిగిరి. మదన్‌లాల్ మిత్రునివంటివాడుకాడు. సహజముగ కపటి, యీర్ష్యాపరుడు, కృత్రిమ స్వభావి. అయినను నిష్కపటివలె స్నేహపాత్రునివలె ప్రవర్తించు చుండును.

ఆనాటిరాత్రి సౌధమువద్ద కలుసుకొనిన యిరువురువ్యక్తులువీరే ! మదన్‌లాల్ తమప్రయాణముగురించి ప్రసంగించవచ్చెను. మిత్రులిరువురు స్వగ్రామమగు చంద్రనగరమువీడి పదునైదేండ్లగుటచే స్వదేశముజూడ కోరికతో అటనుండి పయనమవ నుద్దేశించిరి. ఆవేళ ఆదివారము. నౌకా శ్రయమునందు కనుగొనిన సంగతులబట్టి మఱునాడు పదిగంటలకుగాని స్వదేశముబోవునౌక బయలుదేరదని తెలుసుకొనిరి. రాత్రి చాలవరకు వారలసామానులు సర్దుకొనుటతోడనే జరిగిపోయెను. రమేశునిగదియం దలి గడియారము పదకొండుగంటలు కొట్టుటచే యిక నిదురవచ్చుచున్న దని మదన్‌లాల్ తనబసజేరెను.

మఱునా డుదయముననే రమేశుడు తన కాలకృత్యముల నిర్వ ర్తించుకొని స్నానాంతరము కాఫీ, ఫలహారముల సేవించి మదన్‌లాల్ రాకకై నిరీక్షించుచుండెను. తొమ్మిదిగంటలయింది. మదన్‌లాల్ తన సామానుతో అరుదెంచెను. మిత్రులిరువురు ఓడరేవుకు ప్రయాణమైరి,

ఓడపై భాగమందొకగదియందు యిరువురు సుఖాసీనులైరి. కొలదిసేప
టికే ఓడ నౌకాశ్రయమువీడెను. నౌక సాగరతరంగములుమధ్య నుయ్యే
లవలె నిటునటునూగుచు బోవదొడఁగెను. సముద్రముపైనుండి వీచెడి
చల్లటిగాలికి రమేశుని మానస మెంతయు ఆనందభరితమై యొప్పుచుండెను.
సముద్రయానమెంతయు రమేశునకు హాయిగొల్పుచుండెను. కాని మిత్రు
డు మదన్‌లాల్ రమేశునివలె సంతోషముగలేక ఏదియో ఆలోచనా
పరుడై యున్నట్లు ఆతనిముఖలక్షణములబట్టి చెప్పనగును. ఆతనిమానస
మున పలువిధములగు ఆలోచనలుపుట్టి పరునెత్తుచుండెను. "రమేశున
కింతకీర్తియా! ప్రభుత్వమునందుగూడ యితనిపేరనిన కొనియాడుదురే!
దీనికితోడు తనకంటె యెక్కువ ధనమార్జించెనని పల్కుదురు? నాతోటి
వానికి యింతగౌరవముగల్గుటజూచి యిటు లూరకుండవలసినదే?
కానిమ్ము! ఇతనిని గడదేర్చకబోయిన నాపేరు మదన్‌లాల్‌గాదు. స్వదే
శముజేరిన తనకంటె బీదవాడున్నతస్థితిగాంచెనన్న అందరిలో నగుబాటు
గాదా? అబ్బా! ఎంతధనము! ఈతనిధనముగూడ చేజిక్కినచో కావల
సినదేది! బారిష్టరు మదన్‌లాల్ కోటీశ్వరుడన్న మాట. తొందరపడిన
లాభమేమి? సమయముజూచి నాపనినెరవేర్చెద"నని మదన్‌లాల్ హృ
దయారాటమును యించుక శమింపజేసుకొని యెప్పటియట్లు మెలంగ
జొచ్చెను.

ప్రభాకరుడు పశ్చిమసముద్రమును గ్రుంకెను. నల్గడల చీకటు
లావరించెను, నౌకయందలి విద్యుచ్ఛక్తికాంతి తప్ప వేరొండు లేదు. వేళ
యగుటచే మిత్రు లిరువురు తమ భోజనముల ముగించిరి. రమేశుడు
మాత్రము కొలదిసేపు ఏదియో నవలను చదివి తదుపరి నిద్రాపరవశు
డయ్యెను. అంతదనుక బయట కరిగిన మదన్‌లాల్ గది జేరెను. రమేశుడు
నిదురించుట జూచి తన పనికి గడంగుట మంచి సమయమని తలఁచెను.
[illegible] పెట్టెలను మెల్లగ తనవద్దనున్న తాళపుచెవులతో ప్రయత్నించి

ఒక్కొక్కటి వెదకుచుండెను. ఎందకు తన ప్రయత్నము ఫలించె కాబోలు మదనుని ముఖమండలము వికసించెను. గది గవాక్షమునుండి సముద్రపు గాలి విరివిగ వీచుచుండెను. అంతలో గాలిచే నొక పెట్టె మూత చప్పుడు చేయుచు పడెను. అప్పుడే నిద్ర జెందిన రమేశు డది విని అదరిపడి లేచెను. కనులు విచ్చి జూచి ఎదుట యీ దృశ్యము గాంచెను. తన ప్రయత్నము బయటపడినందున మిత్రుని ముఖము జూడజాలక తాను గుప్పరచిన రివాల్వరు దీసి రమేశుని శిరముపై గురిజూచెను. అంత రమేశుడు తప్పించుకొనుటలో భుజముపై గాయపడెను. అయినను రమేశు డిక జాగుసేయక మదనునిపై బడెను. యిరువురకు బలమైన పోరాటము జరిగెను. యిరువురు గాయపడిరి. కాని రమేశునికి తగిలిన గాయము నుండి రుధిరము స్రవింప బాధ సహించలేక సీరసమున స్మృతివిహీనుడై నేల కొరిగెను. మూడు గంట లయ్యెను. చీకటు లింకను అంతరించలేదు. నొక జిబ్రాల్టరు జేరెను. అదియె సమయమని మదన్‌లాల్ నొక నేవు జేరుసరికి ఆ చీకటులందు అదృశ్యు డయ్యెను.

రేఖ.

బారిష్టరు మదన్‌లాల్ కలకత్తా జేరాడు. రమేశుని విషయమై పలువురు మిత్రులు, వాని బంధువు లడుగ కొన్ని దినములలో వచ్చునని చెప్పెను. రమేశుని ధనమువలన ఆనందము పట్టజాలకుండెను. కాని ఆ వెనువెంటనే రమేశుని సంగతి జ్ఞప్తికి వచ్చుటతోడనే ఆందోళనా చిత్తుడై, రమేశు డెప్పటికైన తనపై బగ సాధించునేమో యను భయ మాతని మానసమున పీడించుచుండెను. రమేశు డా పోరాటమున విగత జీవు డయ్యెనో లేక మరల బ్రతుకునో, మదన్‌లాల్‌న కేమియు తోచుట లేదు.

రాత్రి సుమారు రెండుగంట లయిినది. ఆకాశ మంతయు ముగ్గు పెట్టినట్లు నక్షత్ర సమూహముతో వెల్లివిరియుచుండెను. వాని నడుమ

శశాంకుడు తన చల్లని పండువెన్నెలచే ప్రజ నంతను ఆనందపరచు చుండెను.

మదన్‌లాల్ సౌధోపరిభాగమందలి యుద్యానవనమంతయు కడు రమ్యముగ నలంకరింపబడి జనసమూహముచే కిటకిటలాడుచుండెను. వనమంతయు మదన్‌లాల్ మిత్రులతోనిండి వారలుగావించు కుశల ప్రశ్నలు, హాస్యప్రసంగములతో సందడిగ నుండెను.

విందానంతరము మిత్రులందరు మదన్‌లాల్ వద్ద సెలవుగైకొని ఎవరియిండ్లకు వారేగిరి. అప్పటికి మదన్‌లాల్ పేరుగాంచిన ఇనస్పెక్టరు రాఘవన్‌తో ప్రసంగించుచుండెను. మదన్‌లాల్ రమేశునిపై కల్పిత నేరములజెప్పి ఇనస్పెక్టరు రాఘవన్‌ను తనకు సహాయపడవలసినదని కోరెను. మదన్‌లాల్ నిజస్వభావముగాని, అసలాతడు చెప్పినపలుకుల సత్యాసత్యములుగాని యెఱుఁగని రాఘవన్ తాను తప్పక సహాయ పడుదునని చెప్పెను. ఇట్టులా యిరువురువ్యక్తులు సంభాషించుచున్నపుడొక ముదుసలి పొంచియుండి యంతయు వినుచుండెను. సంభాషణానంతరము మదన్‌లాల్ ఆవ్యక్తిని తమసామీప్యమునుండి పోజూచెను గాని ఎవరో ముదుసలియని వూరకుండెను.

మఱునాడు మదన్‌లాల్ రాఘవన్ లిరువురు తొమ్మిదిగంటలకు కలుసుకొనిరి. అట్టిపై వారిరువుర కీవిధముగ సంభాషణజరిగెను.

'మదన్‌లాల్! నిన్నటినుండి చాలప్రయత్నించితిని. పోర్టునందు గూడ కనుగొంటిని. రమేశుడను పేరువాడెవడు దిగలేదని చెప్పినారు. బహుశః ఆతడు యిచ్చటకు రా భీతిజెందియుండును!'

మ—రాఘవన్‌బాబూ! అటులనా? అయినను మనము జాగరూకులమై యుండవలయును. అతడు కడు మాయావి. ఛద్మవేషి.

రా—వయస్సు ఎంత?

మ—సుమారు ముప్పది. ఎఱ్ఱనిఛాయగలశరీరము. స్ఫురద్రూపి. వంకరలుదిరిగినజుట్టు. సుమారారడుగులుండును. కణతపై కాలినమచ్చ గలదు. అదియే మిమ్ములానావ్యక్తిని గుర్తింపజేయును.

రా—అయిన యిక నాశక్తికొలది తప్పక ప్రయత్నించెద! భయపడకుడు.

ఇంతలో తపాలాజవాను ఒకవుత్తరముయిచ్చిపోయెను. అది మదన్‌లాల్‌న నుద్దేశింపబడి వ్రాయబడెను. అందిట్లుండెను.

'మిత్రద్రోహీ! మదన్‌లాల్!

నేను మృతిజెందితినని యెంచి నిశ్చింతతో నాధనముతో సుఖించుచుంటివా? కదుర్ధర్మశాలివి! నీకుతోడు నిరూపకుడా! అయినను భీతిలువాడనా? యిటుల తిరిగివచ్చుటలో నే నన్ని యిడుములకులోనైతినో వ్రాయ నలవికాదుగదా! నీచుడా! నీపాపకృత్యమునకు ఫలమనుభవింపకపోవు వేచియుండుము. ఈక్షణమునుండియే నీప్రాణముల ఆశవీడుము. ఆనాడు రాఘవన్‌తో మాట్లాడుచుండ నే వినలేదా! ఆముసలి ఎవరు? జాగ్రత్త? మదన్‌లాల్! జాగ్రత్త!

ఇట్లు
రమేశ్'

మదన్‌లాల్ లేఖచూచి కొయ్యబారెను. అతడనుకొన్నట్లే నిశ్చేష్టుడై వినుచున్న రాఘవన్ మదన్‌లాల్ చదువుట ఆగుటతోడనే మరల తెలివిగాంచి తన పరిసరముల నొకపరి వీక్షించెను. మదన్‌లాల్ మేన ప్రాణములు లేవు.

“ఇనస్పెక్టరుబాబూ! చూచితిరా! నే ననుకొన్నంతయు జరిగినది. నే తొలుతనే జెప్పితిగా! ఆతడు కడు మాయావి”

“లాల్! యీ లేఖనుబట్టి జూడ యీతడు విషయములందు మంచి ఆరితేరిన నిపుణుడై యున్నాడే! కానిమ్ము! భయపడనవసరము

లేదు. నే నిప్పుడే నీ శత్రువుని జాడలరయ యేగుచున్నాఁడ" ననుచు రాఘవర్ అటనుండి వెడలెను.

హ త్య.

సూర్యుడు పశ్చిమాద్రిని గ్రుంకుచుండెను. అస్తమించెడి ప్రభాకరుని అరుణకాంతులు పరిసరచెట్లు చేమలపై బడి వాటికొకవిధమగు నూతనశోభ నిచ్చుచుండెను. మందమారుతము హాయిగ వీచుతోంది. చీకటి పడుచుండుటచే పశుపక్ష్యాదులన్నియు తమతమ నెలవుల జేరుచుండెను. అట్టితఱి హుగ్లీనదీతీరము వెంబడి ఒకవ్యక్తి మెల్లగ వచ్చుచుండెను.

రాఘవర్ మదన్‌లాల్ లిరువురు ఉద్యానవనము యెచ్చటికో బోయిరి. అటులే ఆవ్యక్తి నగరము ప్రవేశించి మదన్‌లాల్ గృహమువైపు తన నడక సాగించెను. గృహకవాటము లోనల మూయబడియున్నాయి. అంత ఆ వ్యక్తి తన జేబునందలి సీసాదీసి యందలి ద్రవమును కొలదిగ నా బీగమున పోయ నది విడివచ్చెను. తలుపుల యిలుచొచ్చి గృహమంతయు నలువైపుల కలయజూచెను. తానున్నది ఒక హాలు. అందు మధ్యగ గుండ్రని బల్లయు, చుట్టును కుర్చీలు అమర్చబడి యుండెను. అటనుండి గదులన్నిటి జాగ్రత్తతో వెదకఁదొడగెను. ఎందును మదన్‌లాల్ మందసము కానరాలేదు. తుదకు పసుగుబెండి వచ్చుచుండు నొకగది వెలుపల బంధింపబడి యుండుటగాంచి అందే దస్తకాగితము దాచియుంచునని తలచి తన తాళపుగుత్తి దీసి యందొక్కొక్క దానిచే ప్రయత్నింప మొదలిడెను. రామచంద్ మందసము తెఱచి యందుండెడి వస్తువునేదో ముట్టబోవుచుండ నెటనుండియో పిస్టలు 'ఢాం' అను శబ్దమువ్వయు రామచంద్ 'అబ్బా' అనుచు అఱచెను. అంతలో నేమి జరిగెను.

సంఘటన.

కార్యార్థియై వెడలిన రామచంద్ర యింకను రానందులకు రమేశుడు, ఆతనిపరివారమంతయు ఆతురతపడుచుండిరి. ఎంతకు ఆతనిజాడ లేదు. అంత రమేశబాబు రామచంద్రనకు ఏమిహానిజరిగెనోయని తలచి తానేస్వయముగ బయలుదేరెను.

అటుల రామచంద్రను హత్యగావించిన మదన్‌లాల్ యితరులకు గాని రాఘవన్‌నకుగాని అనుమానము కల్గకుండ శవమును ఆనిశీధమున తానే దీసుకబోయి దూరమున రోడ్డుపైనిడి గృహోన్ముఖుండయ్యెను.

రమేశుడటుల బయలువెడలి త్వరితగతి నగరముజేరి రాజబాట వెంబడివచ్చి మదన్‌లాల్ గృహమువైపు మరిలెను. రామచంద్రనకేమి సంభవించెనాయని ఆందోళితామనస్కుడై వచ్చుచుండెను. అంతలో ఆతనిపాదమున కేదియో మెత్తగలిగుల అదరిపడెను. వెంటనే ఆగి జూడ ఎవరిదో మానవకళేబరము. రమేశుడంత తనజేబునందలి టార్చిలైటు సహాయమున పరిశీలింప తనభృత్యుడు రామచంద్ర. రామ్‌చంద్! రామ్ చంద్! హా! ఎంతదారుణముగ హత్యగావింపబడితివి. నీచు డామద నుడే నిన్నిట్లుగావించియుండును. నేనిప్పుడే వానితుదముట్టించి నీఆత్మకు శాంతి జేకూర్చెదననుచు పట్టరాని ఆవేశమున త్వరితగతి మదనుని గృహముజేరెను. గృహమంతయు నిశ్శబ్దముగనుండెను కవాటములన్నియు బంధింపబడియున్నాయి. రమేశునికేమియు తోచుటలేదు. యింటిచుట్టు నొకపరితిరిగివచ్చెను. గృహమువెనుకవైపునుండి గేటునుదాటి యింటి పైకప్పుజేరి వెలుతురునకై పెట్టబడిన యద్దముజేరెను. మెల్లగ నా యద్దము నూడబెరికి లోపలికిదిగెను. రమేశుడుదిగిన ప్రదేశమంతయు అంధకారము. మెల్లగ తడుముకొనుచు గోడనున్న స్విచ్చినొక్కెను. దీపమువెలుగున అది వంటగదియని గ్రహించి వేరొకగదిలోనికిజని యటుల గృహమంతయు కలయవెదకి ఎట్టకేలకు మందసమున్నగదిం జేరెను.

అందొక నవ్వారుబల్ల, చక్కటిమంచము, అందమగు చిత్రరువులతోడను ఆగదినిండియుండెను. బహుశ అది మదనుని పడకగదియని తలంచెను. అంతలో కోటునందలిగడియారము టంగుటంగుమని పండ్రెండుకొట్టెను. ఆసమయమున టార్చిలైటు ప్రయోగించుట ప్రమాదమనియెంచి రమేశుడు ఆచీకటియందు తడుముకొనుచు మందసముజేరబోవ నంతలో ఏదియో కాలికిదగిలి బ్రద్దలగుచు ధ్వనిచేసెను. మదన్‌లాల్ రామచంద్ శవము నటపీడివచ్చి నిదురించెను. ఆశ్చర్యమున కదరిపడి లేచిజూడ ఏమియు గాన్పింపదు. గదియంతయు చీకటిమయము. తాను నిదురింపబోవునపుడు విద్యుద్దీపముల నార్పలేదు. ఎవ్వరైన యిందు ప్రవేశించిరా? అందుకు అవకాశములేదే? ఏమో తానే మున ద్వారముబంధింప మరచెనేమో? లేక రమేశుడే యరుదెంచెనా యను అనుమానము, భయము లోనుక్కుమ్మడి మదన్‌లాల్‌ను కలచివైచెను. ఎట్టకేలకు ధైర్యమునలేచి విద్యుద్దీపమువెలిగించెను. గదియంతయు నొకపరిజూచెను. మందసముచెంత రమేశునిజూచెను. చేత పిస్టలుతోనున్న మదన్‌లాల్‌ను రమేశుడు జూచెను. ఇరువురకు ఒకరిపై నొకరికి భయముకలదు.

మదన్‌లాల్ రమేశు డెట్లులాగగలైనో తెలుసుకొనజాలకుండెను. ద్వారములన్నియు బంధింపబడియుండ యితడెట్లుల ప్రవేశించెగల్గెనా యని తలంచెను.

నీచుడగు మదన్‌లాల్‌ను గాంచుటతోడనే రమేశున కీక కోప మతిశయింపజొచ్చెను.

'మదన్‌లాల్! ఏమి నీచమంత! ఒకబంటుని హత్యగావించితివా! ఇదిగో! నేనేవచ్చితి?

'ఏమనెదవు?'

'ఏదీ! నాధనము?'

'నీధనము! నీధనమా?' నీకేమైన పిచ్చియెత్తెనా?'

'మిత్రద్రోహీ ! ఇక వాచాలత్వముమానుము. ఇచ్చెదవా లేదా?'

'ఏఁగ్ ! నేనెవరనో యెఱుంగుదువా ? బారిష్టరుమదన్‌లాల్ ! జాగ్రత్త ! నిన్నీక్షణముననే.........'

'ఏమి అంతవరకు వచ్చెనా నీపొగరు జూచెద. నీప్రాణములపై ఆశవీడుమనుచు అంగీయందలి రివాల్వరుదీసి గురిజేసెను. కాని అందు మందుగుండ్లులేవు. పాపము తొందరగ వచ్చుటలో రమేశు డాసంగతి మరచెను.

మదన్‌లాల్ యిదికనిపెట్టి తనజేతనున్న పిస్టలుతో రమేశుని నుదుటిపై గురిజూచి ప్రేల్చెను. రమేశుడు తప్పించుకొనుటలో భుజముపై గాయపడెను. అంత రోషావేశముచె ఆకలిగొన్న సింగమువలె మదనునిపై కలియబడెను. యిరువురకు బలమైన పోరాటము జరిగెను. అందు మదన్‌లాల్ కొట్టిన దెబ్బచే తెలివితప్పి పడిపోయెను. గాయముజెందినను మదన్‌లాల్ లేనిబలమున అదియె సమయమని రమేశుని కాలుసేతులు బంధించి దుర్గంధ భూయిష్ఠమగు నొకగదియందు బంధీకృతుని గావించెను.

రెండవప్రకరణము.

రెండవహత్య.

కలకత్తానగరమున ప్రఖ్యాతివహించిన పురుషులలో జమీందారు అజితబాబుఒకడు. అజితబాబు తన శరీరవిశ్రాంతికై బాలీగంజియందలి నొక సుందరభవనము నద్దెకుగొని అచటనే వైద్యులసలహాపై విశ్రాంతి గైకొనుచుండెను. భవనముచుట్టును వివిధఫలపుష్పాదులతో నిండి యున్నది. సాయంసమయములందు చల్లగాలియందు విశ్రాంతిగైకొను టకు రమ్యోద్యానవనమును దానిమధ్యగ నొక కొలనుగలదు. పుష్ప

లతాదులచే నావనమంతయు సువాసన లీనుచుండెను. ప్రభాకరుని కాంతులా వనమందలి పుష్పలతాదులపై బడ నీరెండవేళ కడుముదంబు గొల్పుచుండును.

అజితబాబు నగరమునుండి అప్పుడేవచ్చెను. ఆ లునందు మనోరమ పుస్తకము నొకదానిని చదువుచుండెను. అంతలో అజితబాబు అరుదెంచెనని తెలియు దాది కాఫీ ఫలహారములు నటనిడి వెడలెను. తండ్రీ కుమార్తెలిరువురు సంభాషించుచు ఫలహారములు సేవించుచుండిరి. అంతలో శంకరలాల్ అట కరుదెంచెను. శంకరలాల్‌నకు గూడ ప్రత్యేకముగ తెప్పింపబడెను. అనంతరము అందరు లోకాభిరామాయణము నను గడంగిరి.

శంకరలాల్ గొప్ప భాగ్యవంతుడు. మనోరమ స్నేహితుడు. యిరువురు ఒకబడిలోనే కాలేజీవిద్య ముగించిరి. ప్రప్రథమమున శంకరలాల్‌ను మనోరమ ప్రేమించెను. శంకరలాల్ స్ఫురద్రూపి. సుందరుడు. నవనాగరికుడు. గొప్ప భాగ్యవంతుడు. దానికి తోడు విద్యగలదు యివి యన్నియు మనోహరమ నాకర్షించెను. కాని కాలమొకేరీతి గడచునా? కాలక్రమమున శంకరలాల్ దుస్సాహవాస యోగము దుర్వ్యసనములకు లోనై కడు అపకీర్తిపాలయ్యెను. శంకరలాల్ మనోరమను ప్రేమించెను. తనకోరిక పలుసార్లు ఆమె కెఱింగించెను. కాని నీచుడు వ్యసనాసక్తుడగు, అతని జూచిన రోతజెందు మనోరమ అట్టి తలంపులు వృధా యని పలుమార్లు జెప్పెను. ఆమెచే వినుగొంది శంకరలాల్ యిపుడు అజితబాబునే అడుగదలచివచ్చెను. ఎట్టులయిన మనోరమ వివాహమాడ దలచెను. శంకరలాల్ వచ్చుటతోడనే మనోరమ అటనుండి వెడలిపోయెను. తుదకు మాటలసందర్భమున శంకరలాల్ తనకోరిక స్పష్టపరచెను. అజితబాబు అదివరకే శంకరలాల్ నడవడి యెఱిగిన వాడగుటచే అందులకియ్యకొనలేను. దానితో శంకరలాల్ ఆగ్రహావంతు

డయి కడుకోపమున అటనుండి వెడలిపోయెను. తనకోరిక నెరవేరనందుకు చింత, అజితబాబు అనంగీకారమునకు క్రోధము అధికమయ్యెను. బాల్యమునుండి ప్రేమించిన మనోరమ తన నిట్లవమానించి నందులకామెకు ప్రతీకారము చేయ నిశ్చయించెను. ఎటులయిన వారలపై పగసాధించి మనోరమను చేపట్ట దృఢసంకల్పితుడాయెను.

సమావేశానంతరము మూడవదినము సూర్యుడ స్తమించెను. లోకమంతయు చీకటులావరించెను. నిశీధసమయము. ఆకాశమంతయు కారుమబ్బులతో నిండి ఆ నిశీధము భీకరాకృతి నిచ్చుచుండెను. ఉఱుములు మెఱుపులతో గృహముల దలి పసిపిల్లలు నిదురింపక యేడ్చుచుండిరి. సంతతధారగ వర్షము కురియసాగెను, వీధులందు జనసంచారములేదు. అట్టితరుణి నల్లటి ఆకృతి యొకటి, మనుష్యుడో భూతమో, ఆ అంధకారమున రాజబాట వెంబడిపోవు చుండెను. శరీరమంతయు నల్లటిబురఖాచే కప్పబడి కన్నులు, ముక్కుపుటము, తప్ప మిగిలిన భాగమంతయు ఆ చీకటి యందు లీనమగు చుండెను. ఆస్వరూపము భూతమని భయపడనవసరములేదు. అటుపోయి అజితబాబు సౌధమువద్ద ఏలనో ఆగెను. కొలదిసేపటిలో ఉద్యానవనమునుండి సౌధముజేరెను. గృహపరిసరమంతయు నిశ్శబ్దముగనున్నది. భవనముపైకి బోవ ఆధారమేమియు గానరాలేదు. తుదకు సౌధముపై కెగబ్రాకిన లతాలతీగాధారముగొని పైకెగబ్రాకెను. మెల్లగ అజితబాబు గదిజేరి జూడ లోపల విద్యుద్దీపము వెలుగుచుండెను. తనజేబునందలి యినుపవూసను, వేరొకపరికరమును దీసి గవాక్షమువూసలను నవలీలగకోసెను. గదిప్రవేశించి సుఖముగ నిదురించెడి అజితబాబును పేరిడి పిలిచెను. ఆనిశీధసమయమున వర్షమున దుమతినను పిలిచెడి వారెవరా యని అజితబాబు తటాలునలేచి తన కన్నెదుట భీకరాకారుడగు ఆనల్లటి వ్యక్తిని గాంచగనే నిశ్చేష్టుడయ్యెను. ఇంతలో ఆవ్యక్తి అజితబాబు నుద్దేశి చి

‘అజితబాబూ! నేనెంత చెప్పినవినలేదు నాకోరిక నెరవేరుటకు నీవొక యడ్డంకి. నీవులేకున్న ఆమెను బలవంతముననైన జేపట్టెద. నాకోరిక తిరస్కరించినందులకిదియే ఫలితమను”చు చేతనున్న రివాల్వరు నాతని వక్షమును గురిజూచి ప్రేల్చెను. ఆభయంకరనినాదము తనలో లీనము జేసుకొనెనో యన ఫెళఫెళమని నొక పిడుగెచ్చటనో పడెను.

మఱునాడుదయమున ఏడుగంటలయినది. రామసరూప్ యథాప్రకారం అజితబాబుగది శుభ్రముజేయవచ్చిజూడ తలుపులు లోపల బంధింపబడెను. అజితబాబు యింకను నిదురనుండి లేవలేదని పిలచెను మారుజవాబులేదు. మరలమరల బిగ్గరగ పిలచినను లోనుండి జవాబు రానందున భయపడి మనోరమకు వార్త దెలియజేసి ఆమె నటకు దీసుకొనివచ్చెను. ఎటుబోవ మార్గము లేనందున ప్రక్కగవాక్షమునుండి ఏమిచేయుచుండెనో చూచెదమని లోపలగోడవైపు ముఖము త్రిప్పబడి క్రిందబడియుండెను. పాన్పు అంతయు రక్తమయము. గవాక్షపు వూచలు లేకుండుటగాంచి లోనికరిగి రామసరూపు తలుపులు తెరచి తోడనే నిర్జీవుడై రక్తమయమున పడియున్న [illegible]ంద్రుని గాంచి మనోరమ భయవిహ్వలయై కెవ్వునకేకవైచి మూర్ఛపోయెను. అంతలో రమేశబాబు కార్యదర్శి గోపీనాధ్ ఎప్పటివలె అరుదెంచెను. అంతయు అల్లకల్లోలము. తనయజమాని హత్యావిషయము విని నిశ్చేష్టుడై కొంతవడికి తెప్పిరిలి లోలోన కడుగుందుచు పైకిలేచి ధైర్యమును మున్నిడి తెప్పిరిలిన మనోరమను [illegible]చుచు సేదదీర్చుచుండెను. గోపీనాధ్ ఆభయంకరదృశ్యముగాంచలేక గదితలుపుల తాళమువేయించెను. తనయజమాని ఆత్మహత్యగావించుకొనెనా లేక హంతకుడెవరైన అందు ప్రవేశించి గావించిపోయెనాయని తలచెను. గోపీనాథ్‌న కేటుతోచలేదు. ఆత్మహత్యయైయున గవాక్షపుటూచలేల బద్దలుగొట్టబడెను. అయినను ఆత్మహత్యచేసుకొనవలసిన అవసరమేమి

యులేదే? ఇన్ని ఆలోచనలొకపరి ఆతనిహృదయమును కలవరపెట్టు చుండెను. వెంటనే సేవకుని ఇనస్పెక్టరుబాబును దీసుకురా పోలీసుస్టేషనుకంపెను. ఇంతలో ఊరకతండ్రికై విలపించెడి అమాయికబాల మనోరమను ఓదార్చుచుండెను.

మనోరమకు సుమారు పదునారువత్సరములుండును. ఆకారమునకుతగినపొడవు, చక్కటిశరీరలావణ్యము, బంగరుఛాయి, కలువరేకుల బోలునేత్రద్వయము, తుమ్మెదరెక్కలబోలు నల్లనిముంగురులుగల్గి అపర రతీదేవివలె యొప్పారుచుండెను. అజితబాబును క్రొక్క తెనోకమాత్రె యగుటవలన తల్లిలేనిలోటు లేకుండ తనకన్నులలో పెట్టుకొని పెంచెను. రూపలావణ్యములు, సంపద, వినయవిధేయతలకుతోడు విద్యావతి. మనోరమకు అనేకగొప్పసంబంధములు వచ్చుచున్నను అజితబాబు మనోరమ నొల్లదలచెను. ఆ పట్నసగువనసు అగును. ఇంతలో అకస్మికముగ మృత్యుపాశంబునని ఎవరెఱుగుదురు! పాపము! మనోరమ దిక్కులేనిపక్షియాయెను. ప్రమాదమునకొక్క యోచనను పలుకకొను నోచుకొనలేదు.

అప్పుడే సుప్రసిద్ధజమీందారు అజితబాబు హత్యగావింపబడెనను నగరమంతయు వ్యాపించెను. ఆనాటి పేపరులన్నిటియందును అజితబాబు హత్యావిషయము! ఇంతలో నొకరు సర్వేయ ఇనస్పెక్టరు రాఘవనను వచ్చిరి. గోపీనాథ్ వారల కెదురేగి రాఘవన్ను వెంటగొనుకపోయి ఒక గదియందు కూర్చుండజేసెను. అటుపిమ్మట రాఘవన్ అజితబాబు గదిజేరి తిన్నగా రీయందు వ్రాయవలసిన రిపోర్టులన్నియు నోటుజేసుకొని యీవల కరుదెంచెను. ఇరువురు వారీవిధముగ సంభాషించిరి.

రా—గోపీనాథ్ గారూ! అజితబాబుగారు మీబంధువులా?

గో—కాదు! నేను వారి ఎస్టేటువ్యవహారములన్నిటిని చూచు మేనేజరును. ఈమె వారి కూతురు మనోరమ.

రా—అటులనా? అజితబాబుగారు ఆత్మహత్య గావించుకొనె ననియూ లేక హత్యగావింపబడెననియూ మీతలంపు.

గో—ఆత్మహత్యగాదని నాయభిప్రాయము. అందులకు నిదర్శనముగ గవాక్షము బ్రద్దలు జేయబడియున్నది.

రా—అవును! అట్టులయిన యీయన కెవరయిన శత్రువులు కలరా!

గో—ఎవరునులేరు ఎవ్వరితోడను విరోధములేదు. ఎదుటిమనిషి మనస్సు కష్టపెట్టరు. దయార్ద్రహృదయులు. అందరు స్నేహితులే! ప్రభుత్వమునను, సంఘమునను మంచి పేరుగలదు.

రా—అయిన యింతకుపూర్వ మెవరితోనైన వివాదపడుటగాని వారి ఆగ్రహమునకు లోనగుటగాని జరిగెనా?

అంత మనోరమ తాను చెప్ప సాహసించక అంతకు జరిగినదినమున శంకరలాలుకును తండ్రికిని జరిగిన సంవాదమును గోపీనాథుతో చెప్ప అతడు రాఘవునకు తెల్పెను.

రా—శంకరిలాల్! యీపేరిపుడు వినుచున్నదే! హత్యజరిగిన ప్రదేశమున ఏమయిన వస్తువులున్నవా?

గో—యిదిగో! యీరివాల్వరు పరుపుపై పడియున్నది. యింతకంటె నేమియు దొరకలేదు.

'గోపీనాథుగారూ! హత్యావిషయము ప్రస్తుతమేమియు తెలియుటలేదు. మీరు శవమును దహింపవచ్చు' నని ఇనస్పెక్టరు పూర్తిచేసి యింటి వెలుపల రక్షకభటుల కాపలా పెట్టెను. హత్యావిషయ మంతయు అగమ్యగోచరముగ నుండెను. హంతకుడు కడునేర్పుతో వ్యవహరించెను. అజితబాబు హత్యగావించుకొనెనని తెలుపుటకని రివాల్వరట్టె విడిచిపోయెను. ఆతనితెలివితో యీవిషయములు దాచిపెట్టిన వాడిని తెలియుచున్నది. భయంకరవలయము విలపించుచున్న మనోరమను

ధైర్యము చెప్పమని హెచ్చరించి గోపీనాథుతో మరల సాయంకాలము వత్తునని బయలుదేరెను. రాఘవరా యిటు లాందోళితమనస్కుఁడై మతిచెడినవానివలె రాణాజేరెను.

మూడవ ప్రకరణము.



స్వధనము.

అటుల స్వధనముకై బయలువెడలిన రమేశబాబు యెంతకు రానందులన రామచంద్రునివలె యీతనికేదైన యిక్కట్టు సంభవించెనాయని రమేశుని యనుచరులందరు చింతిలుచుండిరి. ఎంతనిరీక్షించినను రమేశుఁడరుదెంచుజాడ తెలియనందున మిత్రులందరు కలసి సమర్థుఁడగు బెంటువుడ్ నంపిరి. మిత్రులవద్ద సెలవుగైకొని బెంటువుడ్ నగరము జేరెను. రాత్రి సుమారు పదిగంటలయింది. మదన్‌లాల్ గృహము వెలుపల నిగము వేయబడియున్నది. పరిసరమంతయునిశ్శబ్దముగనుండెను. గృహప్రాంగణమున మాత్రము సేవకుఁడొకడు పహరానిచ్చుచుండెను. మెల్లగ ముఖద్వారముజేరి ఆచీకటియందు సమయమునకై వేచియుండెను. తనజేబునందలి సీసానొకదానిని వెలుపలికి దీసియుండెను. అటుల రెండు గంటలు దాటెను. ఇంతలో లోనుండి గడియారము పండ్రెండున్నర కొట్టను. పహరాజవాను నిదురవచ్చుననుకాబోలు నొకపరి హుక్కా పీల్చి గృహమంతయు చుట్టివచ్చి తూలుచు ఒకచో చతికిలబడెను. అప్పటికి సుమారు రెండుగంటలగును. అదియె సమయమని బెంటువుడ్ పిల్లికంటె మెక్కుడు జాగ్రతతో సవ్వడిగాకుండ వెనుకతట్టునుండి ఆతనిని సమీపించి నోరుమూసి సీసా నాసికారంధ్రములకడనిడ ఒకత్రుటిలో నతడు స్మృతితప్పినవాడై నేలకొరిగెను. వెంటనే ఆతని మొలనున్న

తాళపుజెవుల సహాయమున సింహద్వారముదెరచి యెప్పటి యటుల తన వెనుక తలుపులు బంధించి లోనికరిగెను. లోపలయంతయు చీకటి మయము. తన టార్చి సహాయమున యందలి విద్యుద్దీపము వెలిగించెను. అటుల గృహమంతయు నొకగదివెంబడి మరియొక గదివెదకెను. రమేశుని జాడ కన్పడలేదు. రమేశుడొకవేళ హత్యగావింపబడెనేమో యని భయపడెను. ఇటుల దీనవదనుడై ఆలోచించుచుండ కొలదిసేపటికి ఎట నుండియో దీనమగు మూల్గు వినవచ్చెను. మరల మినవచ్చునేమో యని తలచి వేచియుండ అదేవిధమున వినవచ్చెను. వెంటనే రమేశు డెటనో బంధీకృతుడై యుండునని మూల్గువినవచ్చినదెస బయలు దేరెను. తుదకు తానున్న గదికి ఉత్తరముగ మూడు గదులు దాటుసరికి తన కుడిప్రక్కన వెలుపల బంధింబడియున్న గదిజూచెను. అదియే రమేశుడుండు గదియని తలచి బీగముదీయ ప్రయత్నించి తను పహరా జవానువద్ద తీసుకొనిన తాళపుచెవులగు నెవ్వదలి నొక్కొక్కదానినే ప్రయత్నించెను. కాని విఫలమనోరథుడయ్యెను. తాళమెటుల వచ్చునా యను ఆలోచన యొకటి. యింతలో ఏసమయమున మదన్‌లాల్ వచ్చు నేమోయను భయము ఆతని మానసము కలయపెట్ట త్వరితగతి గది యంతయు నేమైన ఆయుధము దొరకునేమోయని వెదకెను. ఎట్టకేలకు తననేర్పున యినుపవ్రాచనలెనుండి సన్నని అంపచువలెనున్న పని ముట్టులు మదనుని బీరువానుండి సంగ్రహించి గొళ్ళెము నంతయుకోసి తన ప్రయత్నమున సఫలుడయ్యెను. చేతిటార్చి వెలిగించి గదియందు అడుగిడెను. లోనుండి దుర్గంధభూయిష్టమగు దుర్వాసన గొట్టుచు నేల యంత చెమ్మగిలి యుండెను. పాపము రమేశుం కంతకు మూడుదినముల నుండి ఆహారము లేనందున ఆచీకటియందు కృశీభూతశరీరుడై నేలపై పండ చాపయయినలేక కాలుసేతులు బంధింపబడి ఆతడు నేలపై పడి యుండుట గాంచి బెంటువుడ్ మనస్సు ద్రవీభూతమయ్యెను. బెంటువుడ్

త్వరితగతి రమేశుని బంధనముల విప్ప జేబునందలి వేరొక సీసాగీసి రమే శునకు వాసనజూప కొలదిసేపటిలో నధిక బలవంతునివలె రమేశుడులేచి నిలబడెను. కొలదిసేపటికి అటు నిటు నడవగల్గెను. ఇక ఆలసించిన కార్య ముచెడునని అటనుండి తొందరగ మదన్‌లాల్ పడకగదిజేరి మందసము దెరువ తాళములజెన్నుల కై వెదకసాగిరి. హాలునందలి గడియారము మూడుకొట్టెను. ఎచ్చటను మందసపు తాళపుజెవులు కానరానందున బెంటువుడ్ తానుదెచ్చిన పసరు కొంత నందుంచ వెంటనే నాబీగము విడెను. ఇంతలో గృహప్రాంగణమున కారుఆగిన శబ్దమువినవచ్చెను. కొలదిసేపటిలో నాబీగము వీడిరాగా రమేశుడు తన ధనము నంతను దీసి జాగ్రతపరచి యికబో నుద్యుక్తులయి వెనుదిరుగుసరికి తమకెదురుగ రివాల్వరు చేతబూని మదన్‌లాల్ వచ్చుచుండెను. కాలముమించెను. పాపము రమేశుడేమిచేయును. చేత నాయుధ మేమియులేదు. బెంటువుడ్ వద్ద రివాల్వరుగలదుగాని అంగీయందుండెను. అప్పటి కప్పుడే మదన్ లాల్ దగ్గరకు సమీపించెను. సమయము మించినది.

'ఓహో ! రమేశ్ బాబుగారా ! యిటనుండియే పోనుద్దేశించితిరో! నీరసాయనిక శాస్త్రవేత్త యిపుడేమిచేయగలడు. ఒకపరి పట్టువడిన యీమదనుని చేతులనుండి తప్పించుకొనుట కష్టతరమని యెఱుగవు కాబోలు !

'నీచుడా ! మిత్రద్రోహివై నన్ను కడునిడుములబెట్టిన నీపై పగసాధింపలేనా ! ఓపికవహింపుము. దేనికైన సమయము రావలెగదా ?

'ఏమిమాటలు మీరుతున్నవే ! మిత్రద్రోహి ! జాగ్రత. ఆధన మట నుంచుము. లేనిచో నీప్రాణము లీక్షణముననే గొనుటకు చేత నాయుధముజూచితివా !'

రమేశుడది సమయము కాదని తలచి 'ఇదిగో గైకొను' మనుచు చేతనున్న ధనమంచి నటనుంచుటయు మదనుడు దానినందుకొన ప్రయ

త్నింపజోవుటయు అంత దనుక పొంచియున్న బెంటువుడ్ మదనునిచేతిపై తన రివాల్వరుతో కొట్ట నతని రివాల్వరుబోయి దూరమునబడెను. రమేశుడు వెంటనే దానిని జాగ్రతపరచెను. మదన్‌లాల్ యికచేయునదేమి? ఒకక్షణములో యింతకు పూర్వము రమేశునిస్థితి తానుపొందెను.

ఎటులయిన మాయోపాయమున వారలమట్టుపెట్ట ఆలోచించుచు వారలకు లొంగిపోయినవానివలె నటింపమొదలిడెను. ఇంతలో బెంటివుడ్ ముందు మత్తుబోయెనుకాబోలు యీగడబిడివిని మదన్‌లాల్ సేవకుడు చేతపిస్టలుతో వచ్చుచుండెను. వెంటనే బెంటివుడ్ రమేశుని మదన్‌లాల్‌ను జాగ్రతగజూచుచుండుమనిచెప్పి తాను సేవకు డికగదిప్రవేశింప బోవుచుండ తనరివాల్వరుకు పనిగల్పించెను. అంత సేవకునిచేతనున్న పిస్టలు దూరమునబడుటయేగాక చేయిగాయపడెను. సేవకుడు క్రిందబడిన పిస్టలుకై ప్రయత్నింపబోవ నొకపరి కాళ్ళపై గురిజూచిప్రేల్చ కదలలేక యటనే రోజుచు సేవకుడు పడెను. సత్వరమాతని బంధీకృతుని గావించెను. రమేశుడిటు దృష్టిసారించునంతలో యిదియె అదనని వెనుకనుండి మదన్‌లాల్‌పై బడెను. రమేశుడు తన మందబుద్ధికెంతయు నొచ్చుకొనెను. ఇరువురకు బలమైన పోరాటమయ్యెను. రమేశు దనకు రివాల్వరుపయోగించ నిష్టములేకి పెనుగులాడుచుండెను. ఇంతలో తనచేతి రివాల్వరు మదనుని హస్తగతమయ్యెను. పోరాటమున యిరువురు గాయపడిరి. మరల పరిస్థితులుమారెను. కాని దైవముగలడుగదా?

'రమేశ్ ! ఇపుడేమయ్యెదవు. ఇదిగో యీక్షణముననే......' అనుచు నిర్దాక్షిణ్యమున రమేశునికాల్చబోవునంతలో ఎటనుండియో ఢాం అను శబ్దము వెనువెంటనే శిరమునుండి రుధిరముస్రవించ 'అయ్యో!' అనుచు మదన్‌లాల్ క్రిందబడుటయు జరిగెను. రమేశునకు మతిలేదు. తనను రక్షించినవ్యక్తి ఎవరాయని నిశ్చేష్టుడై తిలకించుచుండెను. ఇంతలో హాలునుండి ఒకవ్యక్తి వచ్చుచుండెను. ఆతడెవరోయని పారకు లాతురత

జెండ క్కరలేదు. అప్పుడే తనపని ముగించుకొనివచ్చిన బెంటువుడ్ ఆల సించి ప్రమాదమని తమధనమునుదీసుకొని రమేశు బెంటువుడ్ లిరువురు మరల లాల్ కారుపై నెక్కి తమ గమ్యస్థానముఁజేరిరి.

నాల్గవ ప్రకరణము.

ఆలోచన.

ఉదయము తొమ్మిదిగంటలయినది. పోలీసుఠాణాయందు యినె స్పెక్టరురాఘవన్ అజితబాబు హత్యావిషయమై దీర్ఘముగాఆలోచించు చుండెను. అంతలో గోపీనాథ్ అటకరుదెంచెను. రాఘవన్ గోపీనాథ్‌ను గాంచుటతోడనే తలవంచుకొనెను. ఆతనికేమిసమాధానము జెప్పవల యునో తెలియదు. అయినను తప్పనిసరిగలేచి వానినాహ్వానించి నొక కుర్చీయందు గూర్చుండమనిజెప్పెను.

గోపీ—ఇనస్పెక్టరుగారూ ! హంతకునిఁజాడలేమైన తెలిసినవా? యని ప్రశ్నించెను.

రాఘు—ఎంతప్రయత్నించినను యింతవరకు సరియైన ఆచోకీ తెలి యలేదు. ఇదిజూడ కడుదుర్భేద్యముగనున్నదే ! విరోధులెవ్వరులేరు ! ఆత్మహత్యకాదు !

గోపీ—నేజెప్పినగుర్తులబట్టి శంకరులాల్‌ను గుర్తింపనేలేదా ?

రాఘు—ఆతఁడు మారువేషమున సంచరించుచుండెనేమో ?

గోపీ—అయివుండవచ్చును. ఆతడు కడుమాయావి.

రాఘు—ఎట్టిసిగూఢహత్య ! హంతకుడు గొప్పచతురుడు. మేధా విఅయియుండవలెను.

గోపీ—మీరెటులయిన యీవిషయమును కడుశ్రద్ధవహించి పనిచేయవలయును.

రాఘు—తప్పక. వేరేచెప్పవలయునా? పాపము మనోరమ ఎటు లున్నది.

గోపీ—విద్యావతి, జ్ఞానవంతురాలైనను తండ్రిమరణమున వూరక విలపించుచు అన్నపానీయముల ముట్టుటలేదు.

రాఘు—మీరామెవిషయమై జాగ్రతవహించుడు. యింతకు ముందే తెలిసినవార్తలబట్టి పార్కురోడ్డున వారలుండునటుల తెలిసినది. అంత ఆధారమైనవార్తకాదని నాతలంపు. నేనేస్వయముగ యీవిషయ మున ప్రయత్నించి ఆనీచునిపని పట్టించెద. మీరధైర్యపడకుడు. మనో రమను భద్రముగ జూడుడని చెప్పెను.

అప్పుడే గదియందలిగడియారము 11 గంటలుకొట్టెను. ఇక సాయంకాలము కలుసుకొనెదనని గోపీనాథ్‌ను సాగనంపి తానిలుచేరెను.

రహస్యము బయటపడుట.

అప్పుడే హత్యజరిగి మాసముదినములయింది. హత్యజరిగిన నాటనుండి శంకరలాల్ ఛద్మవేషమున తిరుగుచు రక్షకభటశాఖాధి కారులకు చిక్కకుండెను. కుతంత్రుడు, దుర్వ్యసనాసక్తుడగు శంకరలాల్ ఎప్పుడు మనోరమను చేజిక్కించుకొందమాయని సమయమునకై వేచి యుండెను.

మదన్‌లాల్ ఆనాడటుల పరాభవమునుజెంది తన శత్రువగు రమేశుడే స్వయముగవచ్చి తన్నుట్లుగావించి తన కండ్లయెదుటనే ధన మంతయు పట్టుకొనిపోవుట తలచుకొని హతాశుడయ్యెను. యిక చేయున దేమున్నది. దేనికొరకై తాను మిత్రద్రోహము గావించెనో యట్టి ధనమంతయు నొకత్రుటిలో మాయమయ్యెను.

రమేశునిజాడ లరయ తన భృత్యుల పలువుర నలుదెసలకు బుత్తెంచెను. అందరు విఫలురయి వచ్చిరి. సాయంత్ర మయిదుగంటలు దాటెను. కృష్ణదేవుడేలనో రాలేదు. ఒకవేళ ఆతడింకను తన ప్రయత్నములు గావించుచుండెనో లేక వారలచే పట్టుబడి యిడుములగుందుచుండెనోయని మదన్‌లాల్ ఆలోచింపసాగెను. చీకటిపడింది. రోడ్డుపై అచ్చటచ్చట నున్న విద్యుద్దీపములకాంతితప్ప వేరొండేమియులేదు. ఆలోచనాపరుడయి సలహానిచ్చుటకు రాఘవన్ అయిన రాలేదేయని నిస్పృహజెందెను. యిటుల సుమారు రెండుగంటలుదాటెను. గోడనున్నగడియారము టంగుటంగుమని తొమ్మిదికొట్టెను. ఇంతలో కృష్ణదేవుడాయాసమున నగరుచు వచ్చెను. ఆయాసమున ఆతనినోట మాట రాకుండెను. మదన్‌లాల్ అతనిని కూర్చుండ నియమించి కొలది బ్రాందిని గ్లాసునందలి నీటితోకలిపి యివ్వ కృష్ణదేవుడది సేవించి యిటుల తనవృత్తాంతము చెప్ప మొదలిడెను.

'అయ్యా! నేనటుల తమయొక్క సెలవుగైకొని నగరమున నే నెరిగిన ప్రదేశములన్ని వెదకితిని. ఎందును రమేశునిజాడ గానరాలేదు. తిరిగియుండుటచే ఆకలి దహించుచున్నది. అప్పటికి సుమారు ఆరుగంటలయినది. అంత మన సిల్వర్‌కేఫ్‌కు కేగితిని. అందుప్రవేశించి ఒకసారి నలుదెసలచూచితిని. నొకమూలగ రమేశునివలెనున్న వ్యక్తి వేరొకనితో మాట్లాడుచు ఫలహారముల సేవించుచుండిరి. నాసందేహము తీరుటకై నేనును వారల సమీపముననే కూర్చుండి ముఖలక్షణముల పరికింప మొదలిడితిని. మీరుచెప్పినట్లు రమేశునివలె నున్నవ్యక్తి ముఖమున గాయపుగుర్తు గలదు. అంతటితో అనుమానముతీరక వానిని వెంబడించి ఆతనినెలవు తెలుసుకొనవలెనని నిశ్చయించితిని.

ఇంతలో ఆయాసముతో గ్లాసుడు సోడా చేయ మదన్‌లాల్ మరల బ్రాందితో గ్లాసునిండ యిచ్చెను. అవలీలగ కృష్ణదేవుడది ఖాళీ చేసి మరల నిటుల మొదలిడెను.

'వారలసంభాషణవిన ప్రయత్నించినను చాలనెమ్మదిగ మాట్లాడు చుండుటచే స్పష్టముగా వినబడలేదు. కాని మధ్యమధ్య మదన్‌లాల్— యీరోజుననే......కర్తవ్యము......అనుమాటలు వినబడెను. దానిని బట్టి మనపై వారలేదియో కుట్రపన్నుచుండిరని భావించితిని. ఇంతలో వారిరువురు అటనుండి లేచి తమ బిల్లులనిచ్చి బయలుదేరిరి. రమేశుడు తనకారు లధిరోహింప సిద్ధముగనుండెను. నేనును త్వరితముగ బిల్లునిచ్చి యీవలకరుదెంచి జూడ పరిసరముల జనసమ్మర్ధములేదు. ఇంజను స్టార్టు చేయబడినధ్వని అయింది. అంత ఆచీకటియదను జేసుకొని కారు వెనుక భాగమును ఆసటగాగొని కూర్చుంటిని. కారు కడువేగమున నగరవీధుల బడి పోవుచుండెను. ఆచీకటియందు మెయిన్‌రోడ్డువీడి ప్రక్కవీధులు సందుగొందులు కొన్నితిరిగినో తుదకు నొక యింటిముంగిట ఆగెను. కారు గృహప్రాంగణమున ఆగినశబ్దము వినగా లోనుండి కవాటములు తెరువబడి నలువురు ధృడకాయులువచ్చిరి. వారలకేదియో ఆజ్ఞాపించి రమేశుడు లోనికరిగెను. వెంటనే నౌకరులు మధిరోహించి యటుకొంబోయిరి. అంతదనుక ప్రహరీగోడ నీడనుదాగి పరిశీలించుచున్న నేను బయటికరుదెంచితిని. పరిసరము లెల్లయు నిశ్శబ్దము. అదియే వీధిచివరగృహము. లోపల కేటుల ప్రవేశము గల్గునాయని ప్రయత్నించితిని కాని విఫలమనోరథుడ నయితిని. పైకి జూపరులకు గృహమంతయు పాడుపడి శిథిలావస్థలో నున్నట్లు గాన్పించును. అంత ముఖద్వారము జేరి ఆచీకటియందా నెంబరు నోటు జేసితిని.

మరలమరల మదన్‌లాల్ సింహద్వారములందుచ్చుటయే తడవుగ కృష్ణదేవుడు త్వరితగతి నాలీచేయుచుండెను. మదన్‌లాల్‌నకు తన బృందములో నెవ్వరిని హింసించడు. మర్యాదగజూచి వారల తగురీతి సంతోషపరుచుచుండును. కాని వారు తమయజమానియెడ భయభక్తులతో మెలంగుచు అత్యంత విశ్వాసపాత్రులుగనున్న అగుపింతురు.

అందరిలో కృష్ణదేవుడనిన మదన్‌లాల్‌న కారవ్రాణము. మరల కృష్ణదేవు తనకథ యిటులచెప్పెను.

'నెంబరు నోటుజేసుకొని యీవల కరుదెంచి నచ్చుచుంటిని. అది 127 నెంబరు గృహము. కాని ఎచ్చటున్నదో అది ఏప్రదేశమో ఆ అంధకారమున తెలియలేదు. కొలదిదూర మేగుసరికి అప్పుడె సినిమా నుండి వచ్చెడి వ్యక్తులలో నొకనిని యడుగ యది చౌబజారని చెప్పాడు. అప్పటికి మనసు కుదుటబడినది. అందుండియే రమేశుడిటుల తన యిష్టమువచ్చినటుల ఆడుచుండెను. రేపు ఇనస్పెక్టరు రాఘవన్ సహాయమున ఆగృహము ముట్టడించిన ధనము రమేశుడేగాక ఆతని పరివారమంతయు పట్టువడును. ఈసంగతి తెలియపర్చ వచ్చినాడ'నని కృష్ణదేవుడుపలుక ఆతని చాతుర్యమున కెంతయు సంతసించి నిండుగ్లాసు అందిచ్చెను. మఱునాడు రాఘవన్ సహాయమున రమేశునిగృహము ముట్టడించి తన మనోరథము నెరవేర్చుకొనవచ్చునని తలంచి లోలోన సంతసించుచు నిద్రాపరవశుడయ్యెను.

పా ప ఫ ల ము,

మఱునా డుదయముననే మదన్‌లాల్ యీసంగతి రాఘవన్ నకు దెలుపబోయెను. తొందరగ అప్పుడేవచ్చెను. రాణాయందలి అప్పుడేవచ్చిన వార్తాపత్రిక జదువుచుండెను. మదన్‌లాల్ వచ్చుటతోడనే 'ఏమి విశేషముల'ని ప్రశ్నించెను.

మ—ఇనస్పెక్టరుబాబూ! నేనొక ముఖ్యవిషయము తెలుసుకొంటిని. రహస్యముగా మాట్లాడవలయును.

అంత రాఘవన్ అటనుండి తన ప్రయివేటురూమునకు దీసుకబోయి గూర్చుండజేసెను. మదన్‌లాల్‌గారూ! 'ఏమి రమేశుని నూర్చితిరా ?'

మ:—అవును ! రమేశుడుండుతావు తెలుసుకొంటిని.

రా:—ఏమి ? రమేశుని నివాసమా ? ఎటుల ? ఎవరివలన ! అని ఆశ్చర్యమున నొక్కపరి ప్రశ్నలవర్షము గురిపించెను.

మ—అవును ! మన కృష్ణదేవుడు కనుగొని వచ్చినాడని జరిగిన సంగతియంతయు విశదపరచి ఆనాటిరాత్రియే ఆగృహము ముట్టడింప వలెనని పల్కెను.

రాఘవన్ యీవార్తకెంతయు సంతసించెను. రమేశుడిక తనచే పట్టుబడుటయేగాక ప్రభుత్వమున తన పేరు ప్రతిష్టలు మారుమ్రోగునని లోలోన ఆనందపరవశుడయ్యెను. ఎప్పుడు రాత్రియగునా యని తొందరపడ జొచ్చెను. పలువుర రక్షకభటుల సాయుధులై యుండవలసి నదిగ ఉత్తరువిచ్చెను.

చీకటిపడింది. రాఘవన్‌నకు తొందర ఎక్కువయ్యెను. అప్పటికి సుమారు పదిగంటలవుతుంది. అంతలో మదన్‌లాల్ చక్కటి యుడుపుల ధరించి వీరునివలె వచ్చెను. అతనిముఖమున ఆనంద ముట్టిపడుచుండెను. అంత రాఘవన్, మదన్‌లాల్, కృష్ణదేవులు పలువుర రక్షకభటులతో కారుపై రమేశుని గృహముపై పు బయలుదేరిరి. ఒక అరగంటలో రమేశునిగృహముజేరి కారు రోడ్డునకు ఒకప్రక్కగవదలి కాలినడకను గృహప్రాంగణము జొచ్చిరి. గృహమంతయు చుట్టినచ్చిరి. లోనికి ప్రవేశమునకు వీలులేదు. పరిసరమంతయు నిశ్శబ్దముగనుండెను. సమయమునకై వేచియుండిరి. ఇంతలో ఎచ్చటనుండియో ద్వారమం తెరువబడినధ్వని యగుటయు వెను వెంటనే యిరువురవ్యక్తుల సంభాషణ వినపడెను. అందరు ఎవరితావులందు వారుండిరి,

లోపలనుండి యిరువురు ధృఢకాయులీవల కరుదెంచిరి. మొదటివాని కేదియో రెండవవాడు రహస్యముగజెప్పి తాను మరల లోనికిబోయెను. ఈకాలములో మదన్‌లాల్ లోనప్రవేశించెను. ద్వారము ప్రక్కనే దాగియున్న మదనుడు ఆ నూతనుడు లోనికడుగిడుట తోడనే తన పిస్టలుతో శిరముపై కొట్ట వాడు 'ప్రమాద' మనుచు యఱచి నేలకొరిగెను. యింతలో రాఘవన్ రక్షకభటులతో లోన ప్రవేశించి ఎవరి తావుల వారు రానున్న సంఘటనకు సిద్ధముగనుండిరి. ఆ కేకవిని రమేశుని పరివారమంతయు ఆపదనాటిల్లెనని సాయుధులై వచ్చిరి.

క్రింది హాలంతయు అంధకార బంధురము. అంత నొకవ్యక్తి తన టార్చి నుపయోగించి కోటునందుగలక్రితి వస్తువుపై ప్రసరింపజేసెను. ఆవెలుగున మదన్‌లాల్‌ను కొంతమంది రక్షకభటుల గాంచెను. ఆత డేమిసౌజ్ఞ చేసెనో నొక్కుమ్మడి రమేశుని పరివారమంతయు కలియబడిరి. ఆ చీకటియందు ఎవరెవరి పక్షమువారో తెలియకుండ ఘోరముగ పోరాటము జరుగుచుండెను. మదన్‌లాల్ తప్పించుకొని రమేశుని ధనము నకై వెనుక హాలునుండి మీదపు భాగము చేరుచుండెను. ఎటునుండియో రివాల్వరు ప్రేల్చబడెను. పాపము! మదన్‌లాల్ కది భుజములపై తగిలెను. మదన్‌లాల్ దానికి ప్రతిగ ప్రేల్చుటయు ఎవరో 'అయ్యో!' అని మూలుగుచు మెట్లనుండి క్రిందబడుటయు జరిగెను. మరల మదన్‌లాల్ తనప్రయత్నము కొనసాగింప మెట్లనెక్కెను. ఇంతలో మరియొక సారి గుండుప్రేలెను. ఆ నినాదమునుబట్టి మదన్‌లాల్ అది రాఘవన్‌గా గ్రహించి వెంటనే క్రిందికి వచ్చెను. అటుల ఆ గృహమంతయు కేకల తోను, రివాల్వర్లు ప్రేలెడి ధ్వనులతోను నిండి అప్పటి ఆదృశ్యము కడు భీకరముగ నుండెను. ఇంతలో హాలంతయు కాంతివంతము చేయబడెను. మదన్‌లాల్ రాఘవన్ యిరువురు రమేశుని పరివారముచే చుట్టుముట్టబడిరి. మదన్‌లాల్ అది గాంచి నిశ్చేష్టుడయ్యెను.

ఆ సంకుల సమరమున చాలవరకు మదన్‌లాల్ పరివారము, రక్షకభటులు గతించిరి. మిగిలినవారు రమేశుని వశమైరి. ఆ వెలుంగున వశమైన మదనుని పరివారమేగాక, రక్షకభటులుగూడ తలలువాల్చిరి. అవమాన అపజయము శోకపరిప్లుతహృదయము దహించుచుండ మదన్‌లాల్ మిత్రుని రమేశుని ముఖము జూడజాలక తన రివాల్వరెత్తెను. రమేశుని జంపుటయే ఆతని యుద్దేశము. రమేశుడది గ్రహించి తన రివాల్వరు గురిజూచెను. కాని మదనుని ఆయుధమా సంఘటనందు ఖాళీయయ్యెను. ప్రయత్నము వమ్మయ్యెను. రాఘవన్, మదన్‌లాల్ లిరువురు బంధీకృతులయిరి. అంత రమేశుడు మదన్‌లాల్ నుద్దేశించి యిట్లు పల్కెను. 'మదన్‌లాల్! నీచుడవై నన్నెట్టులయిన అంతమొందింప పలువిధముల ప్రయత్నించితివి. నాధనముకొరకు కలుకతెలచితివి. మిత్రద్రోహి! నీ విట్టి కుతంత్రుడవు, ఆశాపిశాచమని యెఱింగిన లండనునందే మట్టుపెట్టి యుందును. ఎన్నటికైన న్యాయాన్యాయముల పరీక్షింప భగవంతుడు లేడా! అన్యాయము జయమొందునా? న్యాయము జయమొందునా? ఇప్పటికైన గుర్తించితివా?' రాఘవన్! యీతని పల్కులు నిజానిజములు తెలుసుకొనక, మనిషి తత్వమున్నైన యెఱుంగ యీదుర్మార్గునకు సహాయపడుదునని చెప్పినందులకు, కష్టపడి పనిచేసినందులకును బుద్ధికుశలతకు, వివేచనజ్ఞానమునకు మెచ్చి ఆ ప్రభుత్వము నిన్ను అధికారమున నుంచినందులకెంతయు సంతసమగుచున్నది. నట్టిపందవయి నీవేమి డిటెక్టివ్ యినస్పెక్టరు పదవేమి! ఇకనైన మెలకువతో ప్రవర్తింపుము. లేనిచో ఎరుగుదువా రమేశుని. 'మదన్‌లాల్! నీచేసిన దుష్కృత్యములకు ఫలితమిదిగో' యని చేతనున్న రివాల్వరుపయోగించుటయు మదన్‌లాల్ 'అబ్బా' అనుచు మొదలు నరికినవృక్షమువలె నేలగూలుటయు ఒక్కత్రుటిలో జరిగెను.

——

అయిదవ ప్రకరణము.



నూతన సమావేశము.

మదన్‌లాల్ మృతితో రమేశుని కార్యము ముగిసెను. సహజముగ పరోపకారపరుఁడు, దయార్ద్రహృదయుఁడగు రమేశుఁడు అజితబాబు హత్యావిషయ మెఱుఁగుడు. కాని స్వకార్యము ముగియనందున తదుపరి ఆలోచింతమని ఊరకుండెను. ఇపుడు దానికితోడు అపరాధ పరిశోధనావృత్తియందు అనుభవము సంపాదింపవలెననెడి కోరిక తొందర జేయుచుండెను. ఎట్టకేలకు దృఢనిశ్చయుడై అజితబాబు హత్యాన్వేషణమునకై బయలువెడలెను. రమేశు డటుల ఆలోచనాపరుడై పార్కు-స్క్వేర్ జేరి సమీపముననున్న "గ్రాండ్ రెస్ట్రెంటు హోటలున కేగెను. కొలదిగ కాఫీ సేవించి అజితబాబు గృహమువైపు బయలుదేరెను. మార్గమున నొకరిక్షా యెక్కెను. రిక్షామనిషి త్వరితగతి అజితబాబు గృహము "వసంతకుటీరము" వద్ద దింప రమేశుడు వాని బాడుగయిచ్చి తాను సౌధము సమీపించెను. సేవకునకు తన నామధేయముగల విజిటింగుకార్డు యిచ్చి పంపెను. పైభాగమున గోపీనాథ్ మనోరమలు ఏదియో ముచ్చటించుచుండిరి. అంత నా సేవకుడు చేతనున్న కార్డు గోపీనాథ్‌న కివ్వ లెు దిట్లుండెను.

"రమేశబాబు
పత్తేదారు
కలకత్తా."

వెంటనే మనోరమకన్య ఆమెపైకి ప్రవేశపెట్టుమనెను. కొలది సేపటిలో రమేశబాబు అక్కడకు దీసుకరాబడెను. గోపీనాథ్, మనోరమలగాంచి సమస్కరించెను. వారును మరల నమస్కరించి లేచి ఉచి

తాసనమున కూర్చుండ నియమించిరి. అంత వారల కీవిధముగ సంభాషణ జరిగెను.

గో—అయ్యా! తమదీయూరేనా? తమ రెంతకాలమునుండి యీావృత్తియం దుండిరి.

ర—అయ్యా! నాది కలకత్తాయే! నన్ను రమేశబాబుఅందురు. చాలకాలమునుండి సీమయందుండి నేర్చుకొంటిని. అజితబాబుగారు తమ కేమగుదురు.

మనో—రమేశబాబుగారు మాతండ్రి విషయమున మీారు శ్రద్ధగ వ్యవహరింతురా?

గో—రమేశబాబూ! నన్ను గోపీనాథ్ అందురు. నేను చిరకాలమునుండి అజితబాబుగారి ఎస్టేటుకార్యములు జూచుచుంటిని. ఈమె ఆయన కుమారి మనోరమ.

ర—అట్లనా? గోపీనాథ్ మెనేజరుగారు మీారేనా? హత్యా విషయమున ఎవరినైన నియమించితిరా?

గో—ఆ! ఇనస్పెక్టరు రాఘవన్ గారు చాలశ్రమపడుచున్నారు కాని యింతవరకు హంతకుని ఆచోకీ తెలియలేదు.

మ—రమేశజీ! మీారు తప్పక యీాకార్యమున కృతకృత్యులగుదురని నా కేటికో మిమ్ములజూచ నమ్మకము గల్గుచున్నది. దయయుంచి ఈదీనురాలి విన్నపము త్రోసిపుచ్చరని నమ్ముచున్నాను. ఎంత ధనము వలయునో కోరుడు.

ర—ధనముతో పనియేమి? నేనట్టుల ధనమున కాశించెడి వాడనుగాను. మీావంటివారలకు సహాయపడుటయే నావాంఛితము.

గో—బాబూ! మాచిన్నియజమానురాలు చెప్పినట్టుల తమరు గూడ యింపున పనిచేయువలయును.

ర—తప్పక చేయుదును. అయిన అజితబాబుగారి కెవరయిన విరోధులు గలరా ? మీ కెవ్వరిపైనయినను ననుమానము గలదా ?

గో—లేరు. ఆయన కందరు మిత్రులే ! కాని శంకరలాల్ అను యువకు డీపని గావించియుండునని తలంచెద అని ఆనాడు అజితబాబు శంకరలాల్‌లకు జరిగిన వివాద మెల్ల విశదపరచెను.

ర—ఇదియా కారణము. యింక కానలసిన దేమున్నది. తప్పక అతని పనియే. నే నిక సెలవుదీసుకొనెదను. మరి రెండుదినములలో కన బడుదునని అటనుండి వెడలిపోయెను.

నిర్బంధన

ఇనస్పెక్టరు రాఘవన్ ఎన్ని ప్రయత్నముల హంతకుని కను గొందమన్నను ఫలితము గానరాకుండెను. హత్యానంతరము శంకరలాల్ ఛద్మవేషధారియై తిరుగుచు ప్రభుత్వమునకు లొంగకుండెను. శంకరలాల్ అట్టి స్వల్పవివాదమునకు అజితబాబును హత్యగావించునా యనియు, మరొకసారి ఎందులకు గావింపగూడదను తలంపుతో స్థిరత్వమునకు రాలేకుండెను. ఎటులయిన తన మార్గమున కడ్డురాకుండ శంకరలాల ను తప్పింప ప్రయత్నించుచుండెను.

చీకటులు నల్గడల వ్యాపించెను. ఆకాశమున మినుకుమినుకు మనుచు తారలు తమ గ్రుడ్డివెలుంగు నిచ్చుచుండెను. అట్టితఱి భాలీ గంజి మార్గమున ఒకవ్యక్తి వేగగమనమున బోవుచుండెను. కొలదిసే పటుల నడచి తటాలున ఆగెను. ఎదుటనుండి వచ్చెడి రక్షకభటుని గాంచి కాబోలు ప్రక్కనున్న సందునఁబడి పో మొదలిడెను. అబ్బా ! ఆతని నేత్రము లెంతటి తీక్షణములు. అటుల యాపదపాలుబడకుండ తప్పించుకొని కొంతవడికి తన గమ్యస్థానము జేరబోవుచుండెగాబోలు నడక గమనము తగ్గించెను. అప్పుడే పోలీసుఠాణానుండి టంగుటంగుమని

మహారాజవాను పండ్రెండుగంటలు కొట్టెను. నగరమంతయు మాటు మణగెను. ఆ వ్యక్తి ఎవరని పాఠకుల మానసములు తొందరపడవచ్చు. ఆత డెవరు? శంకరలాల్! ఎటులయిన మనోరమను ఆటనుండి గొంపోవు తలంపుతో ఆ నిశీథమున బయలుదేరెను. సౌధపు టుత్తరభాగమందున్న పూపందిరినుండి మేడపై భాగముజేరి అందలి గదులనన్నిటిని పరీక్షించుచుండెను. నాలుగైదు గదుల వెదకెను గాని మనోరమ గాన్పింపలేదు. ఎట్టకేలకు ద్వారముచెంత సత్తముగ మొలను ఖడ్గము ధరించి నిదురించెడి మహారాజవానుగల గది జేరెను. వెలుపల ద్వారము బంధింపబడెను. దారి కడ్డముగ సేవకుడు పరుండెను. అంత శంకరలాల్ జేబునుండి యొకసీసా సేవకునకు వాసనజూప వాడు తెలివిహీనుడై గాఢనిద్రజెందెను. మెల్లగ వాని మొలనున్న తాళపుగుత్తెనుదీసి ద్వారము తెరచి గది ప్రవేశించెను. హాయిగ నిదురించుచున్న మనోరమాసుందర వదన మావిద్యుద్దీపకాంతియందు గాంచి పులకితశరీరుడయ్యెను. ఇపుడిక తన్నడ్డువా రెవ్వరని తలంచెను. ఎంతసేపు జూచినను తనివిదీరకున్న ఆమెను ప్రేమార కౌగిలిడుకొన తలంచెను గాని అట్టి పనివలన ప్రమాదమని తొందరజెందు తన మానసము నూరటపరచి ఆమెనుగూడ నచేతను జేయ నొక్క దీనమగు మూల్గుమూల్గి కొలదిసేపటిలో స్మృతి తప్పెను. ప్రక్కగదియందే పరుండిన గోపీనాథ్ చేత పిస్తలుగొని పరువిడివచ్చెను. ఎదురుగ దృఢకాయుడు, కోపారుణితనేత్రుండునగు శంకరలాల్నుగాంచి వెంటనే పిస్తలు నుపయోగించ నది శంకరలాల్ చేయి గాయపరచెను. చేతనున్న సీసా క్రిందపడి పగిలెను. పాపము! రివాల్వరు అవసరములేదని శంకరలాల్ తేమరచెను. లొంగినవానివలె నటించుచు సమయమునకై వేచియుండెను. తను ఆతురతతో గోపీనాథ్ శంకరలాల్ మాట మరచి మనోరమవైపు తన దృక్కులబరప శంకరలాల్ హరిణముపై లంఘించు కేసరివలె గోపీనాథ్ పైబడి నతనిచేత

పిస్తలుపై కొట్టిన నది దూరమున బడెను. గోపీనాథ్ దానికై ప్రయత్నించెను కాని సమయముమీరెను. శంకరలాల్ నిర్దయుడై గోపీనాథ్‌పై ప్రేల్చిన పాప మతని నుదుట తగిలిన గుండుదెబ్బకు రుధిరంగార నేలకొరిగెను. శంకరలాల్ తన గాయముల లెక్కసేయక రుధిరమటుల గారుచున్నను నిక ఆలసించిన ఆశాభంగమగునని మనోరమను తన భుజముపై నిడికొనివచ్చిన మార్గము ననుసరించి శ్యామబజారు నందలి తన తావు జేరెను.

శంకరలాల్ అటుల తన గృహముజేరి మనోరమ నొక మెత్తని పాన్పుపై పరుండజేసి వేరొక మందు నామె నాసికారంధ్రములకడ నిడ కొలదిసేపటిలో కన్నులువిప్పి జూచెను. ఎదుట తలవని తలంపుగ శంకరలాల్‌నుగాంచి భయవిహ్వలయై నొక పెద్దకేకవైచి మూర్ఛజెందెను. అంత శంకరలాల్ ఆమెచెంతజేరి చన్నటినీటిచే ఆమె ముఖముపై కొలదిగ పోయుచు సేదదీర్చుచుండ కొలదిసేపటికి మనోరమ తెలివినొందెను. పూర్వము తాను నిదురించిన గదిగాదే? తన పరిసరమంతయు మారినట్లు గాంచెను. ఇంతలో శంకరలాల్ అటజేర పాన్పునుండి లేచి దూరమున బోయెను. ఇదియంతయు నీచుడగు శంకరలాల్ కార్యమని తెలచి ఆతని నుద్దేశించి యిటుల పల్కెను.

“మూర్ఖుడా! నన్నిట్లు బలాత్కారమున గొనివచ్చుటలో నీయుద్దేశ్యమేమి?

‘నాయుద్దేశ్యమా! నీవెఱుంగనిదేమున్నది.’

‘పాపి! యింకను నీవెర్రిభ్రమలలోనే యుంటివా! అటులెన్నటికి జరుగదు. ఒంటరిగ నబలచేసి యిటగొనివచ్చి నిర్బంధమున నీయిచ్ఛ తీర్చుకొననెంచితివా?’

‘ధర్మమో! అధర్మమో! నాకవియన్నియు తెలియదు. తుదిసారిగ వేడుచుంటిని! నాకోరిక నెరవేర్చుము’ని.

'తొలుతనే జెప్పితిగదా! నాసేన ప్రాణము లుండునంతదనుక నీకు నే వశమగుట లభించదు.'

'ఏమి! నీపొగరు. బ్రతిమాలుకొలది మితిమీరుచున్నావే? నీవా వశమవనిది. ఏది యిపు డెవ రడ్డువచ్చెదరో జూచెదగాక!' యని పై బడ నుంకించునంతలో మనోరమ నొక్కపెట్టున లెంపపై కొట్ట శంకర లాల్ తూలుచు దూరమునపడెను. అబలయగు స్త్రీ తన్నిట్లు అవమా నించుటచే శంకరలాల్‌నకు కోపమధికమయ్యెను. అంత రోషావేశమున ఉగ్రుడై చేత నొక కొరడాగొని తన యిచ్చవచ్చినటుల మనోరమను అతినిర్దయుడై కొట్టి నొకగదియందు బంధించెను.

'ఇక మూడుదినములు గడువొసంగుచున్నాను. ఈలోపల నీఅం గీకారము తెలుపకేని నీకు శరణ్యా మీరివాల్వరే! ఎటుంగుదువా?' యని కావలివానితో ఆమెకు త్రాగుటకు కొలదిగ నీరు తప్ప యితర మేమియు యివ్వవలదని ఆజ్ఞాపించి వెడలిపోయెను.

ఆ ఱ వ ప్ర క ర ణ ము.

ని జ స ం గ తి.



గోపీనాధుడటుల శంకరలాల్‌చే గాయపడి శరీరమునుండి రుధి రముస్రవించి బాధచేమూల్గుచు డెను. అంత బయట నిద్రాపరవశుడైన సేవకుడు శంకరలాల్ మన్నుమంచు మెకముతప్పెగాబోలు లోనుండి విన బడు దీనమగుమూల్గువిని ఆతురతతో అరుదెంచ రక్తమునబడి పొర్లాడు గోపీనాధునిగని రోజుచు మిగిలినవారిసందరలేపి త్వరితముగ నాతనిగాయ

ములకడిగి కట్టుకట్టి నొకపాన్పుపై పరుండజేసిరి. అంత మనోరమ పాన్పును శుశ్రూషచేయుచుండ ఏదియోచీటి క్రిందబడ సేవకుడదితీసి గోపీనాథునకిచ్చెను. అంతలో తేరుకొనిన గోపీనాథు డదితీసి చదువ నందిట్లుండెను.

గోపీనాథ్ !

ఏమి నీ తెలివి తేటలు, నన్నువట్టుకొన యినస్పెక్టరు రాఘవన్‌ను నియమించితివి. అదే కాక మరల రమేశుడను నూతనవ్యక్తినిగూడ నియమించితివి. మీరు నిసురించుగదిముందు పహరాయుంచితివి. ఇవియన్నియు ఏమునకో నీకిట్లు ప్రారంభించితివిగా ? మనోరమగతి ఏమయినదో తెలిసుకొంటివిగా ? నన్ను బాధించుటయన అంతసులభమని తలచితివి కాబోలు. నాపనినెరవేరినది. ఇక నీపస్తేదారు లెందరువచ్చినను చేసినదేమి ? నీజీవితము నైఆశగలదేని యీప్రయత్నములనుండి విరమించుకొనుము. లేనియెడల అంతబాబుగతియే నీకును పట్టును.

ఇట్లు,

నీహితాభిలాషి,

శంకరలాల్.

గోపీనాథుడీలేఖచదువుటతోడనే శంకరలాల్‌చే మనోరమ ఎట్టి బాధలకు గురియగుచున్నదోయని విచారపడజొచ్చెను. దుర్మార్గుడగు యాతనిచర్యలు తలంచినకొలంది కోపమధికమవజొచ్చెను. ఇంతలో రాఘవన్ అటకరుదెంచెను. ఏమిసంభవించెనోయని గోపీనాథునిజూచుటతోడనే నోటమాటరాక ఆయాసమున "గోపీనాథ్‌గారూ ! ఈగాయము లేమని" ప్రశ్నించెను. అంత చేతనున్న లేఖ రాఘవన్‌నకివ్వ అతడదిచదివి చకితుడయ్యెను.

ప లా య న ము.

రమేశబాబు యెన్నివిధముల ప్రయత్నించినను శంకరలాల్ జాడ తెలియకపోవుటచే నతడాందోళితచిత్తుడై యుండెను. రానురాను తుచ్ఛుడగు శంకరలాల్‌పై ఆగ్రహమెక్కువయ్యెను. ఎటులయిన వానిని తుదముట్టింప కలకత్తానగరమందెల్లెడల వెదకుచుండెను. ఎట్టకేలకు తన అంతరంగిక భృత్యుడు, మిత్రుడగు దీప్తిచంద్ వలన శంకరలాల్ శ్యామబజారున నెం 59 వ గృహమునందు నివసించుచున్నటుల తెలుసుకొనెను. మనోరమకూడ యందే నిర్బంధితయై యుండునని తలంచెను. ఎప్పుడు మనోరమను వానిబారినుండి విముక్తనుచేతునాయని వేగిరపడజొచ్చెను.

రాత్రి పదిన్నరగంటలయింది. రమేశుడొకపిస్తలు తనయంగీయందు గుప్తపరచి బయలుదేరెను. ఒకగంటలో త్వరితగతి శంకరలాల్ గృహముచేరెను. పైకిజూడ అదిపాడువడినగృహమువలెనుండెను. గృహమునందెక్కడ అలికిడిలేదు. ఆవీధియంతటికి చివురగ యీగృహమున్నది. సమీపమందలి వృక్షసముదాయములా నిశీధమున వికృతరూపములు దాల్చి భీతిగొల్పుచుండెను. మధ్యమధ్య చెట్లపై పక్షిపిల్లల 'చుంచుమను ధ్వనితప్ప వేరొండేమియు వినవగుటలేదు.

తనచుట్టుప్రక్కల నెవ్వరులేకుండజూచి రమేశుడు మెల్లగ చేతనున్నత్రాటిని పైకెగరవేయ నది యిరుపకట్టడమునకు తగులుకొనెను. అంత ఆత్రాటిని నిచ్చెనసహాయమున రమేశుడు పైభాగముజేరెను. ఒకపరి తనపరిసరమింతకు ఆచీకటిలో తనకన్నులజూడ సలవరచుకొని గృహమంతయు వెదకెను. ఎచ్చటమనోరమ బంధింపబడినతావు గానరాలేదు. నిరుత్సాహమున యోచించుచుండ యెటనుండియో ఎవరో మూల్గుచున్నటుల విననయ్యెను. మరల నట్టి న ధ్వనివినవగునేమోయని వేచియుండెను, కొంతసేపటికదేవిధముగ బాధకరమగుమూలుగు ఆక్రింద

ధ్వని వినవచ్చెను. రమేశునిమేను కంపించినది. రౌద్రపూరితుడయ్యెను. కాని వెంటనే కోపమునకిది సమయముగాదనితలచి ఆలసించినలాభము లేదని తన ఆయుధము పరిజేసుకొని ధ్వనివచ్చినవైపు నడచెను. అటుల కొన్నిగదులదాటిపోవ బయటబంధింపబడి సేవకునిచే పహరానివ్వబడు చుండుగదిగాంచెను. భటునిచేత తళతళ మెరయు ఆయుధముండెను. అందే మనోరమ బంధింపబడియుండుననితలచి రమేశుడు సమయమునకై వేచి యుండెను. ఇంతలో క్రిందనున్న గడియారము రెండుగంటలుకొట్టెను. తన యజమాని యీరాత్రికిక రాడనుధైర్యమున తనకిక నిదురవచ్చుచుండుటచే బంధింపబడిన మనోరమ పోజాలదనితలంచి అటనే నిద్రాపరవశుడయ్యెను.

భటుడు పరుండుట గాంచి రమేశుడిక తనపనికి గడంగెను. గుమ్మమునకు అడ్డముగ పరుండెను. రమేశుడంత నొకపరి గదియంతయు పరీక్షించి ఎటుదారిలేకుండుట కిటి యూచలను తన జేబునందలి పనిముట్టు సహాయమునకోయుచుండెను. పాపమటుల కోయుటలో రమేశుని దురదృష్టమున నందలి కొంతముక్క చిటికి క్రిందబడి బ్రద్దలయి నొకవిధముగా ధ్వనియయ్యెను. ఆధ్వనికి సేవకుడదరిపడిలేచి జూడ రమేశబాబుని గాంచెను. సేవకుడు చేతినున్న బాకును రమేశునిపై ప్రయోగింప నుంకించునంతలో హా! మను శబ్దము వెలువడెను. వెనువెంటనే సేవకుడు విలవిల తన్నుకొనుచు నేలకొరిగెను. అటుపై తానుగావించిన మార్గము గుండ రమేశుడాగది ప్రవేశించి, యందు పొరలుచు, శల్యమ్మైయున్న మనోరమను గాంచుటతోడనే రమేశబాబు కన్నులనుండి రెండు నీటి చుక్కలు క్రిందబడెను. ద్వారము తెరువ సేవకునివద్ద చెవిలేదు. అంతకు పూర్వమునుండి ఆహారలేమిచే మనోరమకు శరీరమంతయు కృశించెను. ఇంతలో ఏమితట్టెనో త్వరగక్రిందిభాగమున తానంతకు పూర్వము జూచిన శంకరలాల్ గదిచేరెను. అందలి శంకరలాల్ రాత్రి వచ్చునేమో

యని సిద్ధముగనుంచబడిన ఆహారపదార్థములు, మంచినీటిని తెచ్చి మనో
రమకిచ్చెను. కొలదిసేపటికి మనోరమ సేదదేరెను. ఇక నట జాగుచేసిన
ప్రమాదమని మనోరమ చేయిగొని మెల్లన మేడదిగుచుండెను. సోపాన
పంక్తిపూర్తియయి హాలునందు కాలిడెనోలేదో వీధిద్వారము పెద్ద
ధ్వనితో తెరువబడెను. అంత నొకవ్యక్తి లోనికివచ్చుటయు జరిగెను.
ఆవ్యక్తి ఎవరోగాదు శంకరలాల్ యే !

శంకరలాల్ మనోరమా రమేశుల నిరువుర గాంచుటతోడనే
అంగీయందలి రివాల్వరు వెలుపలికిదీసి పైకెత్తెను. ఉగ్రుడై రివాల్వరుప
యోగించునంతలో రమేశుడతనిని నిరాయుధునిజేసెను. క్రోధమధికమవ
శంకరలాల్ రమేశునిపై గలియబడెను. పోరాటమున శంకరలాల్ నిగుల
గాయపడెను. గాయములనుండి రక్తము గారగా బాధ అధికమయ్యెను.
అయినను మొండియగు శంకరలాల్ వాటిని లెక్కగొనక తనశక్తియుక్తుల
నెల్ల నుపయోగించుచు పోరాటము సల్పుచుండెను. రమేశుని రివాల్వ
రెటులో నాపోరున క్రిందబడగొట్టి ఒకిత్రాటిలో నేర్పుగదాని నెట్టెను.
మాయోపాయముల నెరుగని రమేశుడు ధైర్యమున పోరాడుచుండినను
నుదుటిపై తగిలిన గాయమునుండి రక్తము స్రవించ నీరసమెక్కువయ్యెను.
అంత సమయముజూచి సెమడు శంకరలాల్ రమేశుని రివాల్వరుచే
శిరముపై గొట్టగ పాపమదివరకే వీగిపోవుస్థితిలోనున్న ఆతడు స్మృతి
విహీనుడై క్రిందపడెను. రమేశుడటుల పడుటగాంచి మనోరమ భయ
భ్రాంతయై కెవ్వున నొక కేకవైచి మూర్ఛపడెను. శంకరలాల్ రమేశు
నటువదలి మనోరమను తన భుజముపై నిడుకొని వెలుపలనున్న తన
కారుపై నధిరోహించి అచ్చోటనుండి వెడలెను.

ఖైదీ.

రమేశు శిరముపై చాలబలమగుగాయము తగిలెను. ఉదయ
మగునంతవరకు ఆతనికి చైతన్యము కలుగ లేదు. ఏడుగంటలయింది.

శరీరమంతయు నొప్పికల్గించుచుండ ఎటులో లేచి జూచుసరికి వస్త్రము లన్నియు రక్తమయము. రమేశునకంత రాత్రి జరిగిన సంఘర్షణ జ్ఞప్తికి వచ్చెను. గాయములనుండి రక్తము కారుచుండుటగాంచి తన వస్త్రము నందలి కొంతభాగముచించి గాయమునకుకట్టుగట్టి తలుపు తెరువబోవ వెలుపల బంధింపబడియుండెను. అంత గవాక్షవు యద్దములు పగులగొట్టి యీవలకరుదెంచెను. రమేశుడు మెల్లగవీధిజేరి నొక రిక్షాపై తనలో తాను జరిగిన సంగతులకు చింతించుచు చేజిక్కిన మనోరమ తప్పిపోయె నని విచారపడజొచ్చెను.

రమేశుడు తన నివాసము జేరుసరికి అటనెవ్వరులేరు. రఘుదేవుని వలన అందరు రమేశుని వెదుకబోయిరని చెప్పెను. రమేశుడు తనగాయ ములకు వలయుమందువేసి కొంతవడి విశ్రాంతిగైకొనెను. అంతలో శంకర లాల్‌ను వెంబడించిన దీప్తచంద్ వచ్చెను. దీప్తచంద్ వలన శంకరలాల్ భవానీపురముచేరెనని తెలుసుకొనెను. రమేశుడు దీప్తచంద్ చెప్పనసంగతి నిజమగుననియెంచి సంతోషహృదయుడై బయలుదేరెను. గతరేయి యంతయు కష్టనిద్రమలకు లోనై అలసటజెంది యుండుటచే నీరసముగ నుం డెను. అయిననుసమయముమించిన మనోరమదక్కుట దుర్లభమని తలం చెను. వెంటనే గోపీనాథునకు యీ వార్తయెల్ల తెలియపర్చెను. గోపీ నాథుడు రమేశబాబు పడుచున్న శ్రమకు ఆశ్చర్యపడెను. రాఘవన్ కంటె కడు మేధావి, ప్రజ్ఞావంతుడని గ్రహించెను. ఎటులయిన సరియని బయలుదేర సంసిద్ధుడయ్యెను.

భవానిపురము జేరుసరికి పదకొండు గంటలయ్యెను. వెంట గోపీ నాథుడు, సార్జెంటు స్టోనార్డు ఇనస్పెక్టరు రంగనాథం కొంతమంది రక్షక భటవర్గమంత కూడవచ్చిరి. దీప్తచంద్ భవానీపురమందలి శంకరలాల్ సౌధముచెంతకు తీసుకబోయెను. గేటుద్వారముకడ పహరానిచ్చెడు భటులిరువురు మాత్రముండిరి. అంతరమేశబాబు వర్గమంతయు కాలినడ

కను మెల్లగ గృహము సమీపించిరి. మె[illegible] నాలుగుచేరి రమేశబాబు 'శంకరలాల్ గారున్నారా?' యని ప్రశ్నింప ఎవరాయని వారు రమేశు నివైపు దిరుగ నంతలో నిరుప్రక్కల పొంచియున్న రక్షకభటులు వారల కాలుసేతులు బంధించి నోటమాటరాకుండ జేసిరి. దీప్తిచాంద్ చూపిన గుప్తద్వారముగుండా అందరులోనికేగిరి. క్రిందిభాగమంతయు నిశ్శబ్దముగనుండెను. పైనుండి హాస్యప్రసంగములతోకూడిన సంభాషణ వినవచ్చెను. రమేశుడు హాలునందు ఎవరెవ్వరు [illegible] కనుగొనెనో [illegible] శంకరలాల్ నాహ్వానింప పైభాగము జేరబోవుచుండె. ఇంతలో మేడమెట్లపై పదధ్వనులు వినబడెను. శంకరలాల్ పరివారము [illegible] వచ్చుచుం డెను. పాపము రాబోవు [illegible] రాజ్ [illegible] షముగనుండెను క్రిందకెదురు [illegible] [illegible] ప్రతిధ్వనులతో ప్రతిధ్వనించుచు మొదలిడెను [illegible] గృహము [illegible] ముస ఘోరమగుసంఘటన జరిగెను. [illegible] కాల్పులతో నిం డెను. ఒక్కత్రుటిలో హాలంతయు [illegible] శంకర లాల్ రక్షకభటవర్గముచే [illegible] గాయపడెను. పోరాటమున రంగనాథ్ [illegible] బాహువునకు [illegible] చిన్నదెబ్బతగిలెను. పోరాటమున శంకరలాల్ [illegible] భుజముపై [illegible] చేతిపై [illegible] ప్రవహింపసాగెను. [illegible] డని లెక్కసేయక [illegible] [illegible] మనోరమను గదిను [illegible] [illegible] మని శంకరలాల్ మొదలున్న [illegible] గోపి [illegible] గాంచి [illegible] నోరినాథ్ కొట్టిన దెబ్బ కాళ్ళనిలగుల శంకరలాల్ [illegible] అటుల శంకరలాల్ [illegible] [illegible] పోలీసు ఠాణాకు గొంపోబడెను. ఇంతలో [illegible] రు [illegible] రంగనాథ సాక్షులు [illegible] నాయకులు [illegible] [illegible]యు.

(

మఱునాఁడు మధ్యాహ్నము 11 గంటలయ్యెను. కలకత్తాహైకోర్టు జనసమూహముచే క్రిక్కిరిసియుండెను. దారుణహంతకుఁడు చోరుఁడు నగు శంకరలాల్‌ను జూడ అందరును దెంచిరి. తుదకు శంకరలాల్ న్యాయమూర్తిచే దోషియని నిశ్చయింపబడెను. అజితబాబుహత్య, మనోరమా అపహరణముక్రిందను నతనికి ఉరిశిక్షయు, ఆతని అనుచరులకు ఒక్కొక్కనికి రెండేండ్లు కఠినకారాగారవాసశిక్షయు విధింపబడెను.

వస్తాదారు రమేశబాబు ప్రభుత్వముచే గౌరవింపబడి రెండువేల రూప్యములు, సువర్ణపాత్రయు బహుమతిపొందెను.

గోపీనాథ్ మనోరమలిరువురు రమేశబాబు తమకొనరించిన సహాయమునకు వేనోళ్ళబొగడిరి.

ఏడవ ప్రకరణము.

పరిచయము,

శంకరలాల్ శిక్షానంతరము రమేశబాబు గోపీనాథ్ మనోరమల వద్ద సెలవుగైకొని చాలదినములగుటచే తనస్వగ్రామమునకు బయలుదేరెను. కలకత్తాకు చంద్రనగరము సుమారు పదునైదుమైళ్ళుండును. రమేశుడానాఁడు తనసైకిలుపై బయలుదేరుసరికి సాయంకాలము నాల్గుగంటలయ్యెను. త్వరితగతి స్వగృహముజేరుదమను తలంపున రమేశుఁడు వేగముగ త్రొక్కుచుండెను. కాని చీకటులప్పుడే నలుదిశలావరింపదొడగెను. అచ్చటికిక చంద్రనగరము మూఁడుమైళ్ళుండెను. రోడ్డుకిరుప్రక్కలనున్న పొదలూ, చెట్లు యిరుపైపులమార్గముకప్పి ఆచీకటియందు వివిధాకారములతో నొప్పుచు భీతిగొల్పుచుండెను. బాట సరియయినదికాకపోవు

టచే ఆచీకటియందు కాలినడకనే మిగిలినదూరము బోవ నిశ్చయించెను. అటుల వెండుఫర్లాంగులు పోవుచున్నప్పటికి సమీపమున నెచ్చటనుండియో స్త్రీ ఆర్తధ్వని వినవచ్చెను. ఆక్షణముననే ఏదియోపడినట్లు చప్పుడయ్యెను. ఈరాత్రిసమయమున యీరోదన మెవరిదని రమేశుడు తనసైకిలు అట నిల్పి ఆయేడ్పు వినవచ్చినదెసకు మరలిపోసాగెను. పరిసరమంతయు తుప్పలు, పొదలు, మార్గమున్నదికాదు. రమేశుడటుల బాట్లలోన వెంబడి పోవుచు అరమైలుదాటునప్పటికి తనకు దూరమున దారికడ్డముగ యేదియోపడియున్నట్టుల గాంచెను. ఆ దిశనుండియే దీనమగుమూలుగు వినవచ్చుచుండెను. బండి సమీపించునంతలో నొకదిక్కు కాయు దాపొద లంబడి అదృశ్యుడగుట గాంచెను. రమేశుడేతెంచి చూచునరికి బండి తలక్రిందులయియుండ అందొకస్త్రీ గాయపడి కొనయూపిరితో మూల్గు చుండెను. ఆమెచీరకొంత ఆచోరునితో పెనగులాటయందు చినిగెను. రమేశుడంత ఆమెను లేవదీసి గాయములుగాంచి కట్టుకట్టెను.

ర—అమ్మా! మీరెవ్వరు? ఈచీకటియందు ఒంటరిగ ప్రయాణముసలుపనగునా?

స్త్రీ—నాయనా! నీవెవ్వరవో! సమయమునకు నాపాలిటిభగ వంతునివలె వచ్చితివి. ధనముపోయినను ప్రాణముల గాపాడితివి. మాది యిచ్చటకు సమీపమునయున్న రఘునాథపురము. మధ్యాహ్నము పం డ్రెండుగంటలకు బయలుదేరితిని. త్వరగతీసుకబోవుదునని బండివాడు చెప్ప నమ్మి నే బయలుదేరితిని. ఈప్రాంతముజేరునరికి చీకటిపడ బండి వాడు మెల్లగితోలుట మొదలిడెను. ఆదుర్మార్గుడు బండియందు నేనొం టరినగుటచేతను నగలు మటచేతను అపహరింపదలచి యిటబండినాపి నిర్బంధింపమొదలిడెను. నాశక్తికొలది పెనుగులాడితిని కాని లాభము లేకపోగా గాయపడితిని. ఇంతలో నాకేకలువిని నీవువచ్చుట జూచె

గాబోలు నగలుపుచ్చుకొని తన్ను చంపుప్రయత్నము మాని పారి పోయెను.

రమా — ఎంతపనిజరిగినది. ఒంటరిగ యిట్టిప్రదేశముల ప్రయాణము సలుపరాదు. యిప్పుడు మీకేమియు భయములేదు. మీవెంటవచ్చి రఘునాథపురము జేర్చెద. భయపడకుడని ధైర్యము గొల్పెను.

అటుల రమేశు డామెను వెంటబెట్టుకొని ఒకగంటలో రఘునాథపురమున ఆమెగృహము జేరిరి. యిలుజేరి పిలువ పదునాల్గేండ్ల బాలికయొకర్తు ద్వారముతెరువ యిరువురు లోనికిజనిరి.

మఱునాడుదయమునసే రమేశుడు తన గ్రామమునకుబోవు తలంపున తాను వెళ్ళుటకు సెలవిమ్మని కోరెను. అంత నామె తనకంతసహాయము చేసిన రమేశబాబును మరిరెండుదినము లుండవలసినదిగ ప్రార్థింప రమేశుడికను అటులనే యుండవలసివచ్చెను. స్వగ్రామమువీడి చాలదినము లగుటచే యిక నటనుండక మరల వత్తునని చెప్పి మూడవనాడు చంద్రనగరమునకు బయలుదేరెను.

బ లీ కృ త శాం త.

ఉదయమునసే రమేశుడు తన కాలకృత్యములనెల్ల ముగించుకొని యిలుసేరెను. గతరాత్రి యంతయు నిద్దురలేనిచే కడు బడలియుండుటచే నీరసముగ నుండెను. రమేశునకు హంతకునివాఙ్మూలము ప్రకారము రాకుండుటకు హేతువేదియని తలపోయసాగెను. ఆతడపహరించిన ధనమును నెట గుప్తపరచెనో యనియు, ఎటులయిన వానిని సాధించి శిక్షార్హునిజేసి శాంతా, రమాదేవిని కాపాడవలెనని నిశ్చయించెను. ఇటుల ఆలోచనాపరంపర లాతని మనస్సును కలచివైచుచుండ శాంత కాఫీ గ్లాసు నుంచి క్రీగంట నొక్కచూపుబరపి వెడలెను. రమేశుడు శాంతతో మాట్లాడ నుత్సాహము కలవాడైనను అది

సమయముగాదని వూరకుండెను. ఆమె సుందరవిగ్రహము తలంపునకు వచ్చునరికి రమేశునిమేను పులకిత యగుచుండును. బల్లపై కాఫీ నొక గ్రుక్కలో ముగించి వార్తాపత్రిక పఠనమున నిమగ్నుడయ్యెను. అంత శాంతతల్లి రమాదేవి యటజేరి 'రమేశబాబూ! నీదయవలన నిన్నటిరాత్రి సుఖముగ నిర్భయులమై నిద్రించితిమి. ఆనాడటుల జరిగినప్పటినుండియు మనసున కూరటలేదు. తొందరగ మాట ధైర్యము జెప్పువారైన లేక తహతహలాడితిమి. మాశాంత నివెప్పుడువత్తువని వేధించెడిది. ఒందుగుల నైన కాని మాకై నీవు పడుశ్రమ చెప్పనలవికాదు నీఋణమెటుల తీర్చగలనో' అని పల్కెను.

'అమ్మా! మీరంతగ పలుకనక్కరలేదు. నానలన యగునదేమి! అంతకు ఆసర్వేశ్వరుడే బాధ్యుడు' అనెను.

'ఏమో! మాయందు నీకంతకనికరము గలదు గనుకనే వార్త తెలిసినవెంటనే వచ్చితివి. ఏమటులుంటివి. రాత్రియంతయు నిదురబో లేదా?' యని గమేశుని వాడియున్న ముఖముజూచి ఆతురతతో ప్రశ్నించెను.

'ఏమియులేదు. మామూలుబడలికయే! ఏదియో కొంతవరకు మేలుకొంటిని.'

'ఎందులకుబాబూ! నీవుండ వారలెవ్వరు యింట కాలిడ సాహసింతురా?' అని లేనిధైర్యముచ పల్కెను.

రమేశు డారాత్రిగూడ యెప్పటివలె అప్రమత్తుడై వేచియుండెను. ఎంతకు వారునిజాడ గాన్పింపలేదు. అప్పుడే హాలునందలి గడియారము పన్నెండు కొట్టెను. రమేశు డొకపరి గృహముచుట్టివచ్చి ఓర్పుతో వేచి యుండెను. అటుల సుమారు రెండుగంటలు గడచెను. రమేశుడు మరల యథాప్రకారము గృహముచుట్టి వచ్చుచుండ తన సమీపమున

ఏదియో పడుటగాంచి ద్వితీయ క్రిందికి వంగెను. వెంటనే ఎటనుండియో బలమగు దెబ్బ తలపై తగిలెను. ఎవరాయని వెనుదిరుగునంతలో ఆతని నోరు మూయబడెను. చేతనున్న రివాల్వరు అతుల పెనుగులాడుటలో క్రిందబడెను. అంతలో ఆనూతనుడు తనజేబునుండి డేదయో దీసి రమేశునికి వాసనజూప తెలివితప్పి నేలకొరిగెను. పాపమెంతయో పట్టు దలతో వారు నేటులయిన బహ్మకొన నిశ్చయమున రమేశు డిటులయ్యెను. అంత ఆవ్యక్తి తన ప్రయత్నము సిద్ధించెనోయని వికటమందహాసము చిరుపెదవుల తాండవింప రమేశునటనవదలి గృహముజొచ్చి తనపనికుపక్ర మించెను. చేతనున్న టార్చిలైటు సహాయమున అందలి వస్తువులబట్టి అది రమేశుడుండుగదియని గ్రహించి మెలకువతో అంతయు వెదకెను. అందేమియు తనకు పనికివచ్చునది లేనందున తన వస్తువులు మరియొక నైపుణ్య గాయాలుచేరెను. మెల్లగ నుప్రవేశించి వెదకుచు శాంత, ఆమె ఒంటరి నిద్రించు గది గాంచెను. దేదీప్యమానముగ వెలుగు దీప కాంతియందు శాంత ముఖపద్మమెంతయు కడు శోభనీయమై యొప్పు చుండెను. మఱి నూతనవ్యక్తి ఆదృశ్యము గాంచగనే తన మనమున అనేక గాలిమేడలు కట్టజొచ్చెను. జాగుచేసిన ప్రమాదమని తనవద్ద నున్న సన్నటి ఆయుధమువంటి పనిముట్టుచే త్వరితగతి గదిలోనికి మార్గముజేసి ప్రవేశము గల్గించెను. తప్పనిసరిగ మత్తుమందుచే శాంతను నిశ్చేష్టురాలను గావించెను. సర్వమును తన దుర్మార్గత్వమో, వీరత్వమో పాపమో ముదుసలికిజూప కాబోలు నామెను లేపెను. అంత రమాదేవి యులికిపడి లేచిజూడ ఎదుట శాంతను భుజముపై నిడి కొనియున్న శ్రీకాంతారావుని గాంచి భయవిహ్వలయై రమేశునకై కేక లిడసాగెను. వెంటనే ఆవ్యక్తి లాభములేదని ఆమెనుగూడ మూర్ఛ బొందునట్లుజేసి కాలుచేతులు బంధించి వచ్చినదారిని బయటనున్న శకట ముపై నిడుకొని చనెను.

ఉదయ మయిదు గంటలు దాటెను. రమేశున కప్పుడే స్మృతి వచ్చుచుండెను. కొలదిసేపటికి తెలివొంది జూడ తానింటిప్రాంగణమున నేల పైపడియుండుట తెలుసుకొని ఆశ్చర్యపడెను. అంతకు పూర్వము జరిగిన సంగతిమెల్లగ జ్ఞప్తికి తెచ్చుకొనెను. అటనుండి లేచి సింహద్వారముజేరి చూడ గృహద్వారములన్నియు తెరువబడియుండెను. చోరుడు తన కళ్ళ యందు దుమ్ముకొట్టి అతినేర్పుగ తనపని నెరవేర్చుకొనెనని యెంచి, శాంతారామాదేవుల కేమి సంభవించెనో యని లోనికి బోవనుద్యుక్తుడయ్యెను. పాపము ! రమేశుని శిరము పగిలి గాయమెంతయు బాధింప జొచ్చెను. ఆ వ్యక్తియిచ్చిన మందుచేగాబోలు నది మున్నియు పట్టువడుచుండెను. అందులనే మంచినీటిచే గాయమును కడిగి కట్టుకట్టెను. లోనికరిగి జూడ శాంతకాని ఆమతల్లిగాని లేదు. ఆ దుండగులు వారిరువుర బంధీలుగ దీసుకబోయిరా యని భయపడెను. అంతలో నొకటనుండియో దీనమగు మూల్గు వినవచ్చెను. రమేశుడా ధ్వని విని బోవ నొక గది యందు శాంతతల్లి కాలుచేతులు బంధింపబడి శయ్యాపేటికలో పడి యుండెను. అందువలనే యీమె గూడ వారిద్వేషమునకు గురియయ్యె నని యెంచెను. శాంతి యెచ్చట? ఆమె బలముగ వానిచే గొట్టబడి యుండుటయు తెలిసెను. రమేశుడాపరిస్థితిలో శాంతతల్లి నాడి పరీక్షింప వైద్యుని రప్పించుచుండెను. కొంచెముసేపటికి ఇంట నిల్వయుండు పెట్టె నుండి మంచి ఔషధము తీసి ప్రయోగించెనుగాని ఖాన్ యిచ్చిన మందు పనిచేసెగాబోలు ముసలియగు శాంతతల్లి విగతజీవిత యయ్యెను.

ఎనిమిదవ ప్రకరణము.

—※—

అమీర్ ఖాన్.

చోరశిఖామణి అమీర్ ఖాన్ బాల్యముననుండియు యీ వృత్తి యందు ఆరితేరిన చేయి. తన నేర్పువలన కొలదిదినములనే కొంతమంది భృత్యుల జేరదీసి వారల నందరినొక సంఘముగ నేర్పరచెను. ఖాన్ ఆ గుంపున కంతయు సర్వాధికారి. ఆతని అనుచరులందరు ఖాన్ చెప్పి నట్టుల నడవవలసినదే. తుదకు ఆతనికై తమ ప్రాణములనైన నర్పింతురు. కొలది నెలల క్రిందటనే కలకత్తాయందలి సుప్రసిద్ధ వైద్యశిఖామణి ప్రసేనుబాబు హత్యాసందర్భమున ఖాన్ నకై ప్రభుత్వము వారెంతయు పట్టుకొన యత్నించుచుండిరి. కానియింతవరకు సఫలీకృతులవలేదు. అమీర్ ఖాన్ ప్రభుత్వము కళ్ళుగప్పిపుచ్చి యప్పటికప్పుడే ఇక్కడకు యథేచ్ఛతో తన దాడుల నిర్విఘ్నముగ సాగించుచుండెను.

ఇటులానాడు తన చేజిక్కిన కన్యాకుసుమమును అమీర్ ఖాన్ రామనగర మందుగల తన నివాసముజేర్చి నొకగదియందు బంధీకృత గావించెను. ఆమెకు సకలము నుపచారములకై రహీమ్ భార్య గులామ్ను నియమించి తన పనిపై బోయెను.

అమీర్ ఖాన్ తన వుపయోగార్థము పలుతావుల కొన్ని భవనములు బాడుగకు గైకొని తన స్వాధీనమున నుంచుకొనెను. వాటిలో నొకటగు రామనగరు సమీపమందలి 'నవవిహార్' రామనగరునందలి ప్రఫుల్లరాయ్ అను ధనికునిదాభవనము. గ్రామమునకు నాల్గుమైళ్ళ దూరమున నున్నది. రాయిపూర్వులు వాహ్యాళికై వాడెడివారు. యిపుడవసరము లేనందున నూరకనుండుట కంటె ఎంతయో కొంత అద్దె వచ్చుట మంచిదని ఖాన్ అడుగుట తక్కువగ బాడుగకుయిచ్చెను. భవ

నము విశాలమైనదయి వాడకపోవుటచే, ధూళిధూసరములతో నిండి పాడుపడియుండెను. భవనముచుట్టు ప్రహరిగోడవున చక్కటి మైదానము కలదు. ఆకాలమున నది యంతయు పుష్పవనోద్యానము. కాని యిప్పు డదియంతయు పొదలు, తుప్పలు, పెద్దపెద్దవృక్షసముదాయముతో నిండి యున్నది. రాజకోటనుండి చూడ నట భవనమున్నటులే తెలియదు. అమీర్‌ఖాన్ యీసంగతులెల్ల గ్రహించియే యీ ప్రదేశమును తనకనుకూల మైనదని దీసుకొనెను.

శాంతికు 'పనిషహేర్' చేసిన చాలసేపటివరకు గాని స్పృహ రాలేదు. గులాము గానిచ్చిన ప్రత్యుపచారములవలన నాయమ రెండు నాలుగు గంటలకు తెలివినొందినను పరిసరములుగాంచి నిశ్చేష్టురాలయ్యెను. తన స్వగృహముకాదు. తానొక చిక్కటి చిన్నగదిలో నుండెను. గదియంతయు కడుసుందరముగ నలంకరింపబడియున్నది. ఆగదిలో నొకతట్టు రత్నముల మూట కట్టబడి కిటికీలనుండి నగలు బంగారునాణెములు పడుచుండెను. దీనికంతయు ఆసేచూచే కారణమని యెరిగెను. ఆమె పేరు తలచిన క్రోధ మధికమగుచుండెను. యిప్పుడే తానిక్కడకెట్లు వచ్చెనో, తాను బయల్పడునో తెలుపలేకపోయెను. యిప్పుడే మంచినీళ్ళు తెచ్చిన గులాము నట నిరువేచి ఆమెనుగాంచి శాంతి కోపారుణనేత్రయై, 'నీవెవరవు? నే నిట నుండుటకు కారణమేమి? నీ యజమానిపేరేమి? చెప్పెదవా లేదా' యని ప్రశ్నించెను. అంత గులాము శాంతిని మంచి మాటలచే శాంతింపజేసి ఆమెతో యిట్లనియె. 'నీ వెటులవచ్చితివో నీకు తెలియదు. తీసుకొని రాబడినప్పుడు నీకు స్పృహలేదు. మానాయకుడు శౌర్యశాలియగు అమీర్‌ఖాన్. నేను ఖాన్ ఆంతరంగిక మిత్రుడనగు గులాముఖాన్ భార్యను నాపేరు ...'

'ఏమి అమీర్‌ఖాన్! ఆహా! ఎట్టి దుష్టునిచేతిలోబడితిని. నీవెందులకు వచ్చితివి'

ï

'ఖాన్ చే నీసపర్యలకై నియమింపబడితిని.'

'ఇంతకు పూర్వము యీ ధన మపహరించిన మూర్ఖుడేనా యీ అమీర్ ఖాన్?'

'నీకివు డవియన్నియు అనవసరము. కొలదిసేపటిలో అన్నియు తెలుసుకొనగలవు. జాగ్రత్తగానుండుము. అతడరుదెంచువేళ సమీపించు చున్నది.'

'అటులనా? రానిమ్ము! అప్పుడేచూపెద నా సామర్థ్యము. తగిన ప్రతీకారము గావించెదనని' రోషమున పల్కెను.

శాంత రౌద్రావంతమగు ముఖముగాంచి గులామ్ మంచిమాట లచే తన నాయకునిప్రై ఆమె మానసము త్రిప్పజూచి యిటులపల్కెను.

'శాంత ఏమి ఆలోచించుచుంటివి. మానాయకుడనిన అంత తేలికగ యుండెనా! శౌర్యశాలి, వీరతేజోవంతుడు మహమ్మదీయుల కింపౌశీ సలక్షణములు కలవాడు చేరి ఖర్మముగొనిన ఎందరినైన నొక్క పెట్టున మట్టుబెట్టును. ఎంచుకొనుల సందేహింతువు. చిన్నదానవు, తెలి యక మూర్ఖురాలవలె సంచరించక సుఖముగ అతనిచేపట్టి మాకందరకు నాయకురాలునగుము. నిన్నురచేతులలోపెట్ట లాలించును. పరుషభావము మాని అతనికి అనువుగ ప్రవర్తింపుము. అతడరుదెంచు సమయమాసన్న మైనది. నాపల్కు లాలించి నే జెప్పినటుల నడచి సుఖింపుమ'ని హెచ్చ రించెను.

'అమీర్ ఖాన్! ప్రసేనుబాబు హంతకుడా!' పేరు వినునప్పటికి శాంత హృదయము కృంగెను. ఖాన్ యనిన చోరశిఖామణి, ఆరితేరిన చేయి; దారుణ హంతకుడు, యిక వీనిచేతులనుండి ప్రాణములతో బయటపడుట కలలోనివార్తయని యెంచి రానున్న కష్టముల నెదుర్కొన సంసిద్ధయయ్యెను. అంతలో తనతల్లి రమేశులసంగతి జ్ఞప్తికిరాగ తనకై వారెట్టి యిడుముల పాలయ్యారో యని చింతిలెను.

గులామ్ పొరపాటున తన యజమానిపేరు శాంతకు తెలియపర్చి నందులకు భయపడెను గాని దానివలన నష్టమేమని తలచి ప్రారకుండెను. ఇంతలో బయట కారు ఆగినశబ్దమగుటచే త్రుళ్ళిపడి 'అడిగో! హుజూర్ ఖాన్ వచ్చినా'డని తొందరగ ఆతనికి వలయు పరికరముల గూర్చ క్రిందకుబోయెను. గులామ్ హోలునందు ఖాన్‌కు వలయు బ్రాంది, బిస్కత్తులు, రొట్టె, ద్రాక్షాపానీయము మొదలగునవన్నియు నమర్చి ద్వారము తెరువబోయెను. అమీర్ ఖాన్ భవనముప్రవేశించి హోలునందు ద్రాక్షరసము సేవించుచు శాంతవిషయమై ప్రశ్నింప నొడగెను.

గు—ఆమె ఆరోగ్యముగనే యున్నది కాని ఆమె ప్రవర్తన విపరీతముగ నుండునా!

అ—అవును! మొదట యిట్లనే యుండును. గులామ్! నే నామెను అధికముగ ప్రేమించుచిని. నేనే ప్రయత్నించి నాకోరిక నెరవేర్చు కొందును.

గు—హుజూర్! చిత్తము. గొప్ప అదృష్టవంతులు. లేనిచో యిట్టి సౌందర్యవతి లభించదు. తమరు నేర్పిన సాంతముతో వ్యవహ రించిన ఆమె తప్పక తమ కనుకూలతయగును.

అమీర్ ఖాన్ చేతనున్న గ్లాసు ఖాళీచేసి శాంతగదిజేరి చేతితో ద్రోయ తలుపులు తెరువబడెను. అమీర్ శాంత పరుండునని తలచెను కాని ఆమె అప్పుడే స్నానమాచరించి గులామ్ యిచ్చిన దుస్తుల ధరించుచు ఆతనినిగాంచి తనదుస్తుల సవరించి ప్రక్కగ తొలగెను. అమీర్ కామాంతురుడై 'శాంతా' యనుచు సమీపింపబోయెను గాని ఆమె నేత్రద్వయమును గాంచగనే చకితుడై నిలబడెను.

అంత శాంత ఉగ్రనారీమూర్తియై "నీనిటప్రవేశించుటకేమి అర్హం తగలదు? పొమ్మ్మనలను" అని కఠినముగ పల్కెను.

“అయ్యలనా ? ఇది నాభవనమని యెఱుంగవా ? మకరందముగోన ప్రీతితో వ్రాలెడు తేనెటీగవలె నాప్రియాతిమమగు వస్తువున్నకే నేనిట ప్రవే శించుట నేరమని తలంచను. శాంతా ! నేనేల అంతఆగ్రహించి యుంటివి ? నీకోసము [illegible] నీముఖబింబము మరింత [illegible]దమిచ్చుచున్నది. ఏదీ నీ...”

“చాలు ! నోరుమూయుము. ఇక నీతుచ్ఛపుసంగతులుపల్కెద వేల” యని [illegible] కాలిజోడును [illegible] ప్రయత్నించెను గాని లేదు.

‘ఏమి ! [illegible] నీవు నోరెత్తకుము. నీవు యెంతశ్రమపడెందు చుంటివో ! [illegible] సౌఖ్యమనుభ వింపు’ మనుచు [illegible] సమీపించుచుండెను.

[illegible] వెనకకు జరుగుచుండెను. చేత నాయుధము లేదు. ఖాన్ [illegible] వ్యాఘ్రమువలె మీదికివచ్చుచుండెను. ఇంతలో ప్రక్కనున్న గా[illegible] ‘చూచితివా ! [illegible] ప్రయత్న ములజేసెదవు. [illegible] నీప్రాణములు [illegible] గంభీరముగ పల్కెను.

ఖాన్ ఆ మాటలువిని తన జేబునుండి [illegible] ఘోరణి [illegible] ‘[illegible] ! [illegible] విశ్వాసఘాతుకులలోనేదే ! నీపిచ్చి పేల్పులమానుము.

‘[illegible] ప్రతీకారము [illegible] ! ముందుగ నీఘూ రకృత్యములను [illegible] చెప్పుము.’

‘[illegible] కారణమేమి ? ఎరుగని దేమున్నది. [illegible] దారుణ[illegible] రమేశబాబునుండి [illegible] విడదీసి నామానసరాజ్యమునకు అధికారి [illegible] చేయుటకే. [illegible] నిరసించి [illegible] ప్రయత్నించితివిగా ! ఇప్పుడెవరు సహాయము [illegible] చెదగాక.’

‘[illegible] మూ. నీకృతకృత్యములకు అంత్యకాల మాసన్న మైనది. లేనిచో [illegible]. రమేశబాబులయిన నీజాడలరసి [illegible].’

'ఇంకెక్కడి రమేశుడు. ఇప్పటికి రహీముచే బంధింపబడి యే కూపముననో మ్రగ్గుచుండును. ఊరక అడియాసలకు లోనగుటమానుము. నన్నుపొంది సకలసౌఖ్యములనుభవింపుమ'ని సగర్వముగ బల్కెను.

'ఏమి అంతసాహసమా ? అటులయిన యిదిగో యిప్పుడే నీదౌష్ట్యములకు ఫలమనుచు 'చేతనున్న సీసా లేపబలముగ నెత్తుకొని అమీర్ ఖాన్ శిరముపై గురిజూచి విసరెను. ఖాన్ నేర్పున ప్రక్కకు తప్పించుకొనెను. అంత సీసా వెనుకనున్న గోడను తగిలి ముక్కలయ్యెను. అదియంతయు గాజుముక్కలే ! ఇదివరకే లోలోన క్రోధపరవశుడై యున్నఖాన్ శోకక్రోక్కవక్రాయుచునటె శాంతపై లంఘించి ఆమెను పాన్పుపై పడద్రోసి తన చేతులతో ఆమె మెడ గ్రుచ్చిపట్టి బాధింపజొచ్చెను. పాపము ! నిస్సహాయ శాంత యేమిచేయగలదు. అంతకంతకు గోళ్ళు బాగుగ గ్రుచ్చుకొనిన గాయములనుండి రక్తము వచ్చుచుండెను. బలిష్ఠుడగు ఖాన్ పట్టునుండి అబలయగు శాంత విడలించుకొనలేక రానురాను స్మృతివిహీనయైపడెను. శాంత అటులపడిపోవుటగాంచి యిక ఆమె తనస్వాధీనమాయ్యెననుతలంపుతో ఖాన్ ఒకపెద్దదెయ్యపుకేక వేసెను. వెర్రిఆనందము పట్టజాలకుండెను. కాని అంతలోనే అతని ఆనందమంతయు తాళంబున గదితలుపులు తెరువబడుటతోడనే భగ్నమయ్యెను. గులాము ఆకేకవిని లోపలయేమి సంభవించెనోయని ఆతురతతో అటకరుదెంచెను. గులాము ప్రవేశించుటచూడగనే ఖాన్ శాంతపై పట్టువదలి మూర్ఛపడియున్న ఆమెను అటులే చూచుచు నిలబడెను.

గులాము రక్తసిక్తయైపడియున్న శాంతనుగాంచి విభ్రమమజెంది 'హుజూరు ! ఏమిచేసితిరి ! యీరీతి నేలని' అని ప్రశ్నించెను.

అంతఖాన్ యిప్పటికిస్పృహపొంది తానుగావించిన వెలివిమాలినపనికి సిగ్గుపడుచు ముఖమువంచి 'గులామ్ ! ఏమియు లేదు !' అనెను.

'ఏమియు లేదా? అటులనటలో అర్థమేమి? పాన్పుపై పడియున్న ఆయువతిని చూచితిరా!'

'ఆమెమూర్ఛపొందినది. అంతకన్న వేరేమియుహానిలేదు. ఆమెను ఆరోగ్యవతిగజేయుటకని నీకువదలుచున్నా' ననుచు గదిద్వారము సమీపించెను.

ఇంతలో గులామ్ శాంతను సమీపించి గాయములజూచి "కోపము" హుజూర్! నీశరీరము నీచే మరచితివిన్నదే! స్త్రీలను లాలించుటయిదియా. ప్రేయసిని తనకు ప్రేమవశమగుటకు ప్రియముగాదరింప వలసినపద్ధాన మిదియా! ఏమి నీపశుత్వము యీ కృత్యములచే నిన్ను ప్రేమించుటకు మారుగ మరింతగ నిరసించును.' అని మొగము వాచునట్లు జివాట్లుపెట్టెను.

"గులామ్! ఏమి నీవాచాలత్వము. చాలించుము. తగిన సమయము వచ్చును. త్వరలోనే ఆమె నాపాదాక్రాంతయగునట్లు చేసెద. అప్పుడు చూచెదవుగాక నానేర్పు! ఏల అటులపల్కెద" వనుచు తన క్రూరచేష్టల తానె మెచ్చుకొనుచు అటనుండి వెడలెను.

తొ మ్మి ద వ ప్ర క ర ణ ము.

ర హీ మ్

రహీమ్ ఎంతమంచిపేరు. పేరుకుతగినట్లు యీతని సమర్థతకూడ గొప్పదే! ఖాన్ ముఖ్య అనుచరులలో రహీమ్ మొదటివాడు. ఆతనికై తన ప్రాణములనైన అర్పింప సాహసించును. ఖాన్ గూడ నింతటిముఖ్య విషయమైనను రహీమ్‌తో ఆలోచించనిదే చేయడు.

అది కృష్ణపక్షము. సుమారు రాత్రి పదిగంటలగును. నాయకుని ఖాన్ ఆజ్ఞాప్రకారము శరవేగమున తన శకటముపై రఘునాథపురము

బోవుచుండెను. ఆతని మానసము పెక్కు ఆలోచనలకు తావయ్యెను. ఖాఁ చెప్పినచొప్పున శాంతయుంట గుర్తు ధనస్థాను కాక రమేశుని గూడ బంధించి తేవలయునని యుద్దేశించెను.

ఇనస్పెక్టరు రాఘవన్‌కు పట్టేదారు రమేశబాబు ప్రతిభ వెల్లడి యగుటతోడనే స్నేహమెక్కుడయ్యెను. ఈవిషయము రమేశబాబు ప్రవర్తనయేమియు బోధపడుటలేదు. ఎంతో త్వరించుచు తెలియకుండ ప్రయత్నించి తను తన కంటె ముందముగ వేయుచునే యుండెను. డిటెక్టివులను ప్రభుత్వోద్యోగులకంటె యింత తెలివితేటలెక్కడవని ఆశ్చర్య సంభ్రమములకు లోనగును. అందలో రమేశబాబు చర్యలన్నియు విపరీతముగ నుండెను. రమేశుని పనినేర్పు, రాత్రిగాంచి లోలోన యూహ్య చొరదు చున్నను తప్పనిసరి యగుటచే ఆతనితో గలసి పరిశోధనలందు పాల్గొన వలసివచ్చె. మరల రఘునాథపురము బోవుటెందులకో యింతకాలము ఉండుటకు హేతువేమియో రాఘవన్‌కు బోధపడలేదు.

నా డేలనో రమేశబాబు అసిస్టెంటు రవీంద్రను కేకను పిలువ లేదు. తొందరగ రమేశబాబు చెప్పినచొప్పున తన వేషము మార్చు చుండెను ఇంతలో రమేశబాబు గారు టాంగాకు వచ్చిరని ప్రస్తావించి రవీంద్రా! ప్రయాణమునకు సామగ్రి సిద్ధమైనదా? అన్నియు సిద్ధపరుచుట పూర్తి యయినదా! అని ప్రశ్నించెను.

"బాబూజీ! అన్నియు సిద్ధపరచితిని."

'పనీ! బాగుగ నీ వేషము మార్చితివే! నిన్ను నేనే నమ్మ లేకుంటిని' అనెను.

'రమేశ్‌జీ! మనగృహయజమాని అనుమానించుటకుగదా?'

'మనల నెవ్వరు గుర్తింపరు. త్వరగ బయలుదేరవలయు నిమ్మ' అని పలుక రవీంద్రుడు తన అంగీయందు రివాల్వరు జాగ్రత్తపరచి బయలుదేరెను.

ఆకాశమున నక్షత్రములు మినుకు మినుకు మనుచు తమ గ్రుడ్డి వెన్నెల నిచ్చుచుండెను. అంతలో పెనుభూతమువలె మేఘసమూహములు గగనమంతయు కప్పివున్న లోకమంతయు అంధకారబంధురమయ్యెను. [illegible] దేరిన రమేశ రవీంద్రు లిరువురు త్వరితగతి శాంతగృహము సమీపించు నప్పటికి పదునొకండు గంటలు దాటెను. గృహము నలు ప్రక్కల [illegible] ప్రదేశము. [illegible] చెట్లు చేమలు [illegible] పుష్పలతాదులచే [illegible] గొల్పుచుండెను. ఆ నటిక చీకటిలో [illegible] లిరువురు ఒకరికొకరు నొకయ నవ్వడిచేయక [illegible] [illegible]

[illegible]

'ఆగుము. ప్రాణములపై ఆశ గలదేని నీప్రయత్నము చాలింపు'మనుచు ఆనూతనుడు గద్దించిపల్కెను. రవీంద్రుడికి చేయునదేమున్నది. దగ్గర రమేశబాబులేడు. తప్పనిసరిగ వానికి వశుడయినట్లు సూచనగ రెండు చేతులుపైకెత్తి అటులే నిలబడెను. కాని రవీంద్రుని మానస మానీచునికి వశమగుటకు సహించుటలేదు. మొండిధైర్యమున మరొకమారు తన చేయి అంగీయందు పోనివ్వ ప్రయత్నించుచుండ ఆవ్యక్తి రవీంద్రునిపై లైటు పరిపూర్తిగ ప్రసరింపజేసి రవీంద్రా! నీటక్కరిపనుల కట్టిపెట్టుము. లేనిచో యీక్షణముననే నీశిరము వేయిముక్కలగునని రివాల్వరు చేతగొని ప్రేల్చుటకు సిద్ధముగ నుండెను. రవీంద్రుడు తనప్రయత్నము మానలేదు. నూతనుడు గుండ్లు దట్టించుచుండెను. పాపము రవీంద్రుని జీవితము నిముషములలో నున్నది. ఏ తెలివిచేతకానివాడైనను బొమ్మిది గజముల దూరమున నున్నవానిని గొట్టలేడా? ఆతడాదిలవగుండ్లు యిప్పటికి రవీంద్రునిశిరము వ్రయ్యలుజేయు ఆతనిశిర మెట్టనో యెగిరి యుండెడిది. కాని అట్టిఘోరము జరిగలేదు. ఆరివాల్వరు ప్రేలుటకు ముందుగ ఒక విచిత్రసంఘటన జరిగెను. రవీంద్రు డది గుర్తించి యుండలేదు. కమ్మరిసాలయందు వినబడు సమ్మెట దెబ్బయట్లు 'ధన్' మనుచు ఆనూతనుని శిరముపై నొక పెద్దగుద్దు తగిలెను. అటుల జరిగిన మరుక్షణముననే ఆతనిచేతనున్న రివాల్వరు నేలపై బడుటయు ఆతడు మొదలునరికిన వృక్షమువలె అటునిటు ప్రూగుచు స్మృతిహీనుడై క్రిందికి పడుచుండ ఏదియో 'దిమ్మని' తలిగినట్లు నిద్రమయ్యెను.

రవీంద్రుడిటు తన్ను ఆపదనుండి రక్షించిన వారెవరాయని ఆలోచించుచు ప్రక్కను పడియున్న హంతకుని టార్చివెలుతురున జూచుచు చేష్టలుదక్కి అట్లే నిలబడెను. ఇంతలో సమీపమునుండి పడియున్న నూతనవ్యక్తి ముఖముపై మరియొకలైటు మెరిసెను. రవీంద్రుడులికిపడ వెనుదిరిగిచూడ తనయజమాని పత్తేదారు రమేశబాబు.

మ ర్మ ము.

'రమేశ్ జీ ! మీరా ?

'అవును ! ఏమట్లు ఆశ్చర్యముగ జూచెదవు. క్షేమముగనుంటిరా? ఆగుండు నీకు తగులలేదుగదా !'

'తగులలేదు ! నాశరీరమునైన తాకలేదు.'

'సర్వేశ్వరుడు దయామయుడు ! ఆలస్యమైనదో కష్టమయ్యెడిదే!'

'బాబూ ! సమయమునకు మీరెటుల రా గల్గితిరి ! వింతగ నున్నదే !'

'రవీంద్రా ! నేనాతనికొక గజముదూరముననుంటిని. మధ్యనున్న పొదయే అడ్డు. ఆతడు నన్ను చూడలేదు. మొదట చేత రివాల్వరు దాల్చి అటు నిటు పచార్లుచేయు నాతనిని యీచీకటిలో గాంచగల్గితిని. అంతలకే నన్ను వదలి వెళ్ళితిని. నేనాతనిని గుర్తించి వెంబడించకపోయి నచో నిన్నటుల రక్షింపకపోవుటయేగాక మన యిరువురి ప్రాణము లీపాటికి వేరొకలోకము జేరెడివి. అయిన దేదో అయినది. మంచియే జరిగినది. రమ్ము ! ఆతడెవరో చూతము. రమేశుడటుల హాంతకునిజేరి టార్చివెలుతురును వానిపై ప్రసరింపజేసెను. రవీంద్రుడు తలచినట్లు ఏనుగువలె కళేబరముగల్గి స్మృతిలేనట్లు పడియున్న వాని జూచిరి. ఆవ్యక్తి దీర్ఘకాయుడు, మంచిమీసముల ధరించెను. చూపరులకు ఆతని ముఖమునుబట్టి క్రూరస్వభావునివలె నుండెను. పొడుగాటికాలుసేతులు, కడుపెరిగిన ఉదరముగల్గి చూపరులకు యించుక భయము గొల్పు చుండెను.

'రవీంద్రా ! యీతడెవరో తనపొట్టకై ననుచేసి పాటుపడు సోమరి వలె నున్నాడే ?'

'నే ననుకొన్నటులే జరిగినది.' అనుచు రవీంద్రుడు ఆవ్యక్తికి దగ్గరగవచ్చి నిగిడ్చిచూడ శిరమునుండి వాడటుల తూలుచు పడుటలో

ప్రక్కనున్న చెట్టుమోదువలన తగిలినదెబ్బచే రక్తము స్రవించుటగాంచి 'బాబూ! ఎటుల స్రవించుచున్నదో' యనెను.

'అవును. నేకొట్టినదెబ్బవల్లగాదు. ఆత డామోదుపై పడుటచే అట్టిగాయము కల్గినది. అబ్బా! నుదుట కంఠ్లకుచాల సమీపమున తగిలినదే! రవీంద్రా మందుల నీటు తెమ్ము. గాయముకడిగి కట్టు కట్టెదము.

రవీంద్రు డాతురతతో 'బాబూజీ! అధికారుల విషయమై వార్త నంపలేదేమ'ని ఆశ్చర్యమున పల్కెను.

'రవీంద్రా! యిపుడవి యన్నియు చెప్ప తీరికలేదు. ముందుగ ఆతనిదుస్తులుమార్చి జాగ్రత్త పరుపుము. జేబులన్నిటిని వెదకుము. మన కనుకూలించు వస్తువులేమైన లభించునేమో'

రవీంద్రుడంత 'యివిగో!' యనుచు జేబునుండి పిస్తలు, కొన్ని కాగితపుముక్కలు, ఒక కవరు, టార్చిలైటు వెలుపలికిదీసెను.

'ఏమి? కాగితములా? ఆకవరేమి?'

'ఇదిగో! రవీంద్రా! కావలసిన ముఖ్యవస్తువు లభించినది. బహుశ యిదియె గుప్తధనపుప్లాను. అద్ని సీలుదీసి జూచెను. అది శాంత గృహమునందలి ధనము దాచిన ప్రదేశముచూపు ప్లాను. రమేశుని ఆశ్చర్యమునకు మేరలేదు. అందు అన్నియు గుర్తింపబడియుండెను. దీనికొరకే యీతడు నియమింపబడెను. యీతడెవరో తెలుసునా! రహీమ్! చూచితివా యీతనిపేరగల యీలేఖ' అనుచుండ డాక్టరు వచ్చిన ధ్వనివిని నాకాగితములు జాగ్రత్తపరచి ఆయన నాహ్వానింప బోయెను.

రమేశుడు, డాక్టరు, రహీమ్ గాయముగురించి తీవ్రముగా ఆలోచించుచుండిరి. డాక్టరు పరీక్షించి చాలబలమైనగాయము తగిలినదనియు, సూదిగనున్న ఆమోదు నుదుట లోతుగ దిగుటచే మెదడున కపాయమని

చెప్పెను. అందుచే జ్ఞాపకశక్తి క్షీణించుట, మతిచెడుటగాని కల్గునని ఆతడు తెలివినొందుటకు రెండుమూడుదినములు పట్టునని చెప్పి కొన్ని ఔషధములనిచ్చి తనదారిని వెడలెను.

కాని అది లేఖయందలి కొంతభాగమే. మిగిలినభాగము చినిగినది. చూడుమని రవీంద్రున కిచ్చెను.

రవీంద్రుడదిపుచ్చుకొని చదువదొడంగెను. అందిటులుండెను.

రహీమ్ !

నేనెచ్చటకేగితినో నీవు తెలుసుకొనగల్గితివన్నమాట. నేను దానిని కనుగొనగల్గుదునని దృఢనమ్మకములేదు. నీవు వెదకుచున్నావే ఆతడు మనల నొకసారిమోసగించినాడు. ఆతడట్టివాడయినను తప్పక ఆకార్యమాతడే.........

చదువుటముగించి రవీంద్రుడు 'బాబూ ! ఎవరివద్దనుండి వ్రాయబడెనో తెలియలేదు' అనెను.

'ఇంకను గ్రహింపలేదా ! ఆలేఖకుడు వీరలనాయకుడే !'

'నిజముగ ?'

'చూడలేదా ? ఆలేఖ రహీమ్‌వంటివాడు వ్రాసినదికాదు. పదములు సరళి తెలియుటలేదా !'

'అవును. ఆతడెవరో మంచి విద్యావంతుడువలెనున్నాడు.'

'ఈకవరుపైనున్న విలాసముబట్టి యీరాత్రియే సంగతులు తెలుసుకొనెద. అప్పుడన్నియు విశదమగును. ఈతనికని పెట్టియుండి స్పృహవచ్చిన పిదప ఆతడేగెనని పల్కును. జాగ్రతగ నోటుజేసియుంచుము.'

'ఆతడేవైన చెప్పునా ? డాక్టరు రెండుమూడుదినములవరకు లేవడనిపల్కెనుకదా ?'

———

ప ది య వ ప్ర క ర ణ ము.



వి మో చ న ము.

రమేశబాబు అటుల రవీంద్రునిపిడి స్టేషన్ జేరుసరికి మెయిల్ వచ్చియుండెను. తాను సమయమునకే వచ్చితినని సంతసించెను. బండికదలెను. రమేశుడొక మొదటితరగతిపెట్టెయందు సుఖాసీనుడయ్యెను.

రమేశుడంతవరకుజరిగిన విషయములనెల్ల తలంచుచు ఆలోచనానిమగ్నుడయ్యెను. ఆరాత్రి తాముబయలుదేరి వెళ్ళినందుకు వృధాయవలేదని సంతసించెను. రహీమ్‌వద్ద దొరకినకాగితములు ఆలేఖ అవియన్నియు తనకు ముందుమార్గమునకు కడు వుపకారులని యెంచెను. వీనిఆధారమున తానిక గట్టిప్రయత్నముచేయ నిశ్చయించెను. అటులతలపోయుచు ఆలేఖ నొకపరి వెలుపలకుదీసిజూడ అందు 'వనవిహార్' అని యుండెను. 'వనవిహార్' ఎక్కడిది? ఎన్నడు వినియుండలేదు. అంతపటముదీసిజూడ కలకత్తాకు పాట్నాకుపోవుమార్గమున వున్నటుల తెలుసుకొనెను. ఇట్టిహంతకులకు అనువగుప్రదేశము. ఎటులయిన 'వనవిహార్' జేరవలయును. తప్పక శాంత అచ్చోటనే బందీకృత గావింపబడియుండును. అంతలో మెయిల్ కలకత్తాజేరెను. రమేశబాబు తొందరగ పార్కువీధియందలి తన గృహముజేరి కారును సిద్ధపరుప డ్రైవరునకుజెప్పి తనగదిజేరెను.

రమేశుడొకపరి తనవద్దనున్న ప్లానుతీసి పరీక్షించి మార్గము కనుగొని తనకారు వేగముగనడుపసాగెను. రెండుగంటలసమయమున జనసమ్మర్దమేమియుండును? రమేశునకెచ్చట మార్గమున మనుష్యసంచారమే గాన్పింపలేదు. మార్గమున కిరుప్రక్కల పొదలు, చెట్లు, చేమలతో నిండియున్న వన్యప్రదేశము. ఇంతలో ఆతనిప్రయత్నమునకు శుభసూచకమో యన చంద్రుడు కారుమబ్బులనుండి బయటపడి తననిండుతేజస్సుతో

ప్రకాశించుచుండెను. రమేశుడటుల వడిగబోవుచుండ ఒకటో రెండు మార్గములుకలసెను. ఎటుబోవలెనో తెలియుటలేదు. ఆనూతనమార్గము రాజబాటనుండి చెట్లనడుమగబోయెను. అందు కారు లటునిటుపోయిన చక్రములగుర్తులుతప్ప వేరొకగుర్తులు లేవు. రమేశబాబునకు అనుమానము కల్గెను. తుదకెటులయినసరేయని దృఢనిశ్చయుడై నూతనమార్గమున ఆవనముజొచ్చెను. మార్గమిసుమంతయు ప్రయాణమున కనువుగలేదు. అటులొకమైలువెళ్ళునప్పటికి పోనుపోను పల్లపుప్రదేశమగుచుండెను. అది గొప్పలోయప్రదేశమని రమేశుడు గ్రహించెను. మరల తనప్రయాణము సాగింప దూరమున చెట్లమధ్యనుండి ఆగ్రుడ్డివెన్నెలయందు ఏదియో గృహమున్నట్లు ఆకృతికనబడెను. రాజబాటకు సుమారు యీగృహము మూడుమైళ్ళుండును. లోయప్రదేశమగుటచే అచ్చట ఆగృహమున్న టులే కన్పించదు. రమేశునకది ఎవరిదో తెలియదు. తనపిచ్చినమ్మకముతో ముందునకు సాగుచుండెను. రమేశునకును ఆగృహమునకును నూరుగజ ములదూరముండెను. గుబురులచాటునుండి ఒరులకంట బడకుండ రమేశు డాగృహపరిసరముల పరీక్షించుచుండెను. చూచుటతోడనే యింతకు పూర్వము ఎవ్వరిచే వాసపడియుండలేదని గ్రహించెను. ఒకవేళ యీ హంతకుల నాయకుడే యిటనున్న తానింతకష్టపడనక్కరలేదు. శాంతను విడిపించుట, ఆనీచునకు తగినశాస్తి జేయుటజరుగును. అటుల తలంచుచు సమయమునకై జూచుచుండెను. అప్పుడప్పుడే తారకానాథుడు మరల మేఘావృతుండగుచుండుటగాంచి చీకటియగునరకు వేచియుండి మెల్లగ ముఖద్వారముజేరెను. బయట తాళముండుప్రదేశమునకై వెదకెనుగాని లేదు. ద్వారమునకు చిన్నరంధ్రముగలదు. అందుండి ముందున్నది పెద్ద హాలనితెలుసుకొనెను. తనచుట్టుప్రక్కల నెవరైన తనచర్యల కనిపెట్టు చుండిరేమోయని యన్నివైపుల కలయజూచి యెవరులేరని నిశ్చయుడై తనవద్దనున్న తాళపుచెవులతో ప్రయత్నింప తుదకు అదృష్టవశమున

బీగమువిడివచ్చెను. అంత ఆ తాళము తన చెవినిబెట్టి అది 4309 నెంబరు గల 'కిశోర్ చంద్ భూపతిలాల్' అనుకంపెనీ వారిదని గ్రహించి మెల్లగ తలుపులదీసి హాలునందు ప్రవేశించి వెనుకనే తలుపులబంధించెను. ఏదైన శబ్దము వినవగునని కొంతసేపు వేచియుండెను. కాని యెట్టిధ్వనిలేదు. గృహామునందంతట నిశ్శబ్దమునకు రమేశున కాశ్చర్యముకల్గెను. రహీమ్ నాయకునిగృహామా లేక తానూరక యీపాడువడియున్న గృహాము జొచ్చి కాలయాపనగాపించుచుంటినా యని తత్తరపడసాగెను. ఒకవేళ తన్ను బంధింప నీరలెటులైన దాగియుండిరాయని అనుమానించెను. ఏది ఎటులయిన తాను ప్రవేశించెను. ఇక యెట్టికష్టములకులోనైనను అందలి సంగతులు తెలుసుకొన నిశ్చయించి గృహామునెయు పరీక్షింపు తలంపుతో తనటార్చి వెలిగించెను. దానివెలుతురున తనకు సమీపమున గగ్గరగవేయబడిన ద్వారముగాంచెను. జాగ్రతతో ద్వారముచేరి మెల్లగ గది ప్రవేశించెను. గదినొకపరి పరీక్షింప మరలటార్చి నుపయోగించెను. అందు మధ్యగ నాలుగైదుకుర్చీలు మధ్యగ నొకగుండ్రటిబల్ల యుండుటగాంచెను. బల్లపై కాల్చివదలివేయబడిన రెండు సిగరెట్లు వుండెను. వాటిని జూచునరికి యింతిదనుక అందెవరు నివసింపలేదను రమేశుని యాలోచనలు నున్న మాయమయ్యెను. బహుశ అవి రెండు మూడు రోజులక్రిందట కాల్చబడి యుండునని నిశ్చయించెను. అటుల ఆలోచించుచు టార్చిని వేరొకప్రక్కకు ప్రసరింపజేయ ఏదియోదీపపు కాంతివంటి వెలుతురు కనబడసాగెను. టార్చినార్పి బల్లపై నుంచి వెలుతురు కాన్పించు వైపుకు నడచెను. సమీపించిజూడ అంతయు ఆరిపోయి కొలదిగ మండుచున్న శితలదేశీయు లింటనుండెడి పొయ్యివంటి సాధనము. దానితో చలి దీర్చుకొందురు. అంత రమేశుడాయింట జనులున్నారని తలంచెను. ఎటునుండియో మాటలు వినవచ్చెను. అంతలో బయట అడుగులసవ్వడి విన నయ్యెను. వెంటనే ప్రక్కనదాగి

రమేశుడు తన టార్చికై ప్రయత్నింపబోవు నంతలో తటాలున గది తలుపులు తెరువబడుటయు అందుండి రమేశుని కన్నులు మూతలువడ వేరొకటార్చి ముఖముపై మెఱసెను. అంత తనయెదుటనుండి 'నిలువుము అడుగు కదల్చిన ప్రాణములు పీడెదవు. నీజిత్తుల చాలించుమ'ని రోష పూరితములగు వాక్కులు వినవచ్చెను.

రమేశబాబు నివ్వెరపడెను. కారణము తలవనితలంపుగ ఎట్టెదుట చేత పిస్తలుధరించి తన్ను ఆజ్ఞాపించు నూతనవ్యక్తియే. కంఠధ్వనిబట్టి ఆ వ్యక్తి స్త్రీమూర్తియని గ్రహించెను. ఒక స్త్రీమూర్తికి తానిట్లు వశుడగుట తలంచి రమేశుడు ఖిన్నుడయ్యెను. మరుక్షణముననే ఆవ్యక్తి టార్చి అటునిటు రమేశబాబుపై ప్రసరింపజేయుటలో ఆమెచేతనున్న పిస్తలు గుర్తించెను. తనకెదురుగ ప్రయోగింపబడ సిద్ధముగనుండెను. ఆమె ఆకారమునుబట్టి ఎట్టిపనికైనను వెనుదీయదని చెప్పవచ్చును. ఆమె తప్పక కాల్చివేయునని యెఱుగును. ఏమిచేయగలడు. ఇంతలో "ఢాం" అను విరుద్ధమగు శబ్దమగుటయు రమేశుడొక్కప్రక్కకు తప్పించుకొనుటయు ఒకత్రుటిలో జరిగెను. కాని పాపమారవ్వ రమేశబాబు తలనుండి దూసుకొనిపోయి కొలదిగ గాయపరిచెను. మరల రెండవమారు పేల్చునని రమేశుడు తలచెను. తన జీవితముపై ఆశలేదని యెఱుగును. కాని అటుల జరుగుటకుమారు వేరొకధ్వని దానివెనువెంటనే హా! అనుచు ఆ స్త్రీమూర్తి నేలకొరుగుటయు చేతపిస్తలు క్రిందబడినశబ్దము వినవయ్యెను. రమేశునకిదియంతయు విచిత్రముగ దోచెను.

రమేశుడటుల ప్రయత్నించునంతలో వేరొకహస్తము రివాల్వరు నందుకొన సమీపించెను. రెండుచేతులు నొక్కపరి సమీపించెను. కాని రమేశుడే నేర్పుగ ముందుగ రివాల్వరు వెలుపలికిదీసి నూతనవ్యక్తిపై గురి జూపెను. రమేశుడంత గంభీరస్వభావముతో "నీవెవరయిననుసరే! కదలితివా జాగ్రత్త" యని కఠినముగ పల్కెను.

"రమేశబాబూ ! చంపవలద"నెడి మాటలు వినబడెను. రమేశు డా గొంతుక ధ్వని విని వెంటనే తన టార్చిక్రై ప్రయత్నించెను. ఆ నిశీథ మున, నూతనప్రదేశమున తన పేరు పిలుచువా రెవరా యని విభ్రమ జెందెను. శాంత నదివరకు చూచెనే గాని ఆమె మాట్లాడుచుండ విని యుండలేదు. రమేశున కేమియు తోచలేదు. వెంటనే తన టార్చి ఆ వ్యక్తిపై ప్రకాశింపజేయ ఆ వెలుతురున రమేశు డామెను గుర్తించి "శాంతా ! నీవా ? యిచ్చటనే యుంటివా" యని ఆశ్చర్యమున పల్కెను.

"రమేశబాబూ ! అవును. ఇక్కడనే బంధింపబడితిని."

"శాంతా ! ఎటుల బంధింపబడితివి. కారణమేమి ?"

"రమేశబాబూ ! యిప్పుడు చెప్ప వేళ లేదు. ఆలసించిన మన ప్రాణములు దక్కవు."

"ఈ స్త్రీ ఎవరు ! ఆమె నన్ను చంప ప్రయత్నించినది. కాని అంతలోనే నేల కొరిగినది. ఏమి జరిగినో నాకేమియు తెలియకున్నది. నాకు విషయము కడు ఆశ్చర్యముగ నున్నద"ని పల్కుచు రమేశు డటు తిరిగి ఆమె ప్రక్కనే పడియున్న లాంతరు తీసి జూచి "సరోజ శాంతి" అని బిగ్గరగ పల్కి శాంతవైపు తిరిగి జవాబునకై వేచియుండెను. అంత శాంత జరిగిన సంగతి విశదపరచెను.

"అటులయిన నీవామెను స్పృహతప్పునటుల గాయపరచితివిగా ! నా నేత్రములా వెలుతురును చూడలేకపోయినవి. ఆమె రెండవమారు ప్రేల్చ నుంకించునంతలో నీవామె వెనుక జేరెయుండవలెను. నీవు రానిచో తప్పక ఆమె నన్ను నిర్దయురాలై కాల్చియుండెడిది. నన్ను నీవు రక్షించితివి. నీ ఋణ మెటుల తీర్తును. లెమ్ము. త్వరగ మన మిటనుండి పోవలయు" ననెను.

"రమేశబాబూ ! ఆనాడు మీ గృహమున మీతో సంభాషించి వెడలివచ్చుచు నొక రిక్షాపై పోవ నిశ్చయించి నొక రిక్షా పిలచితిని.

రిక్షా ఎక్కితినో లేదో కొలది దూర మేగునప్పటికి ఎవరో రిక్షాయందు ఎక్కుటయు నాపై కలియబడి ఏదియో వాసన జూపెను. ఇక మరి నాకు తెలివితప్పినది. మరల యిచ్చట పాన్పుపై పరుండియుండ తెలివి నొంది జూడ యీామెచే వుపచారములు బొందుచుంటిని. వేకువజామున యీామె యిట తిరుగుచుండు పదముల సవ్వడి వింటిని. అటు లామె ఎన్నడట్లువేళ తిరుగసందడిన కారణ మేమని ఆమెను వెంబడించితిని. ఆమె నన్ను గుర్తుపట్టకుండ వెన్నంటి యిట మీాకు ఆమెకు జరుగు సంవాదము వినుచుంటిని. అంతట పహారావానిని మూర్ఛపడజేసిన "క్లోరోఫారమ్" పూయబడిన బట్ట యీామె చేత నుండుట గాంచి అదియే ఆసమయమున ఆయుధముగ నుపయోగించ వెనుకనుండి ఆమె ముఖము ముంగట బెట్ట [illegible] ఆమె ఊపిరి పీల్చి వెంటనే నేల కొరిగెను. అంతలో రమే శుడు "ప్రమాద మేమియు లేదు. త్వరలోనే ఆమె తెలివినొందు" నని ఆమెను పరీక్షించి పల్కెను.

"నిజము! ఆమె నాపై అవసరమునచ్చినపుడు వుపయోగింప [illegible]. కాని అనవసరముగ వదలిపెట్టును"

"ఏ సాహసికురాలు! అవునుగాని శాంతా ఆమె ఎవరో పేరే మియూ [illegible] చెప్పక నా మనస్సున కారాటము పెంచ్చుగావించు చున్నది"

"ఆమె పేరు గులామ్! మూరుడగు నాయకునికంటె మంచిదని చెప్పవచ్చు".

"అయిన ఆమె రహీమ్ భార్య. అవునా శాంతా?"

శాంత [illegible] సురేశుని సూక్ష్మదృష్టికి అచ్చెరువొంది "రమేశబాబూ! అది మీాకెట్లు తెలిసెను. రహీమునుగూర్చి మీారెరుంగరని తలంచి తిని".

"నాకంతయు తెలుసును. ఆతడుకూడ అందెవేసిన చేయే కాని [illegible] కొలదికాలము పట్టును".

“ అటులనటలో అర్థమేమి ? గులామ్ ఆతనిగూర్చి కడు వెరగు జెందినది. ఆతడు వెడలి మూడుదినము లయినను యింతదనుక ఏవిధ మైనవార్త లేదు. ఆయిన రహీమ్ ఎటనుండెనో ఎఱుగుదువా ? ”

“ యిప్పుడు నన్నచ్చటకు తీసుకుపోయెదరు ”.

“ అది గులామ్‌పై ఆధారపడియున్నది. ఆమె యెచ్చటకుపోవునో ఆప్రదేశమునకు___

‘గులామ్ యెచ్చటికైన వెళ్ళునా ?’

‘తప్పక వెళ్ళును. లేచిజూడ మనముపారిపోయితిమని తెలుసుకొనును. ఆమెతప్పక తనమిత్రులుండు తావుజేరబోవును. మనపలాయనము సంగతి తెలుపబోవును. మనమామెను వెంబడించవలెను. శాంతా ! తెలిసినదా !’

‘కాని ఆమెనెటుల వెంబడించగలము’

‘ఎటులనా ? మనమిచ్చట ఆమెబయలుదేరునంతకవేచియుందము. త్వరలోనే ఆమె తనగమ్యస్థానముజేర బయలుదేరును. నేనువెంటనే ఆమెకు తెలియకుండ అనుసరింపవగునని పలుక వారిరువురు గులామ్ పడి యున్న గదికెదురుగనున్నగదిలో చీకటిలోనున్న మరుగుప్రదేశమున దాగిరి.

కొలదిసేపటికే గులామ్ స్పృహజెంది తనకుజరిగిన సంగతినెల్ల స్మరణకుదెచ్చుకొనెను. డిటెక్టివు రమేశునిమాట జ్ఞప్తికిరాగ భయమధికమవజొచ్చెను. తప్పక ఆతడు శాంతను వెంటదీసుకపోవుననియు, శాంత అటుల రక్షకభటశాఖాధికారుల పాలబడుట తమకంతయు హానికరమని విచారించెను. తననాయకుడుపెట్టినబాధలకు కోపమున శాంత తమరహస్యములనెల్ల చెప్పునని భయపడెను. అటుల ఆందోళించి త్వరగ గులామ్ లేచి శాంతయుండుగదిజేర అందు శాంతలేదు. ద్వారముచెంత పహరావాడుపడియున్నాడు. ఆమెకు శాంతమస్తులుగూడ కన్పించలేదు. ఇంతలో గృహసమీపమున కారువచ్చెడిధ్వని వినవచ్చెగా ‘అరుగో ! పోలీసులు

పోలీసు' లనుచు భయవిహ్వాలయై కేకలిడుచు గవాక్షముజెంతజేరిచూడ తనమిత్రవర్గములోనివాడగు అజీజ్ కారునుండి దిగుటగాంచి మనస్సు కుదుటపర్చుకొని త్వరగ వారలకు గృహద్వారము తెరచెను.

'అజీజ్ ! అజీజ్ ! రమ్ము ! త్వరగరమ్ము.'

అజీజ్ ఆమెముఖిక్షణములుబట్టి అనుమానాస్పదుడై 'గులామ్ ! ఏమిసంభవించినది' అని ఆతురతతో ప్రశ్నించెను.

'ఏమున్నది ? అజిస్గులమారి రమేశుడిటకు వచ్చినాడు.'

'ఎక్కడ. చెప్పుము. వాని నీక్షణముననే' అని రివాల్వరు వెలుపలికి దీసెను.

'యింకను ఎక్కడ. శాంతారమేశు లిరువురు యిటనుండి పలాయితులైరి. మన నాయకుని చేతులలో మన ప్రాణములు దక్కవు. కానిమ్ము. ఎటులజరుగునో ! మరల వారు పోలీసుదళముతో వచ్చి ముట్టడించులోపల మనమిచ్చటనుండి పోవలయును.'

'ఎచ్చటకు పోవుదము.'

'మనెక్కడకు ? కంబరుకోటకు.'

'అటులయిన త్వరపడుము' అని వారిరువురు బయటనున్న కారుపై వెడలిరి.

ఇది యంతయు తన రహస్యస్థలమునుండి వినిన రమేశుడు శాంతనుజేరి 'శాంతా ! అజీజ్, గులామ్ లిరువురు 'కంబరుకోట'కు వెడలిరి. ఆతడు రహీమ్ సంగతి తెలుసుకొనవచ్చెను. రమ్ము. వారల వెంబడింతము' అని పల్కెను.

ప దు కొ ం డ వ ప్ర క ర ణ ము.

రహస్యమందిరము — అమీర్ ఖాన్.

ఖాన్ బృందములో అజీజ్ ముఖ్యుడుకాడు. మిగిలినవారిలో రహీమ్ తరువాత యీతడే సమర్థుడు. రహీమ్ వార్తలేమి యు తెలియ

రానందున ఆతని స్థానమున అజీజ్‌ను నియమించెను. అజీజ్ సమయానుకూలముగ మెలకువగల్గి ప్రవర్తించును. రహీమ్ తరువాత ఖాన్ కితడే నమ్మినబంటు.

రమేశుడంత కారునాపి దిగుచు 'అదిగో భవనమునందు అప్రక్క వేరొక ద్వారమున్నదే! అయిన వారలు ప్రవేశించినది వెనుక భాగమునందలి ద్వారము 'మనముకూడ నందుండియే ప్రవేశింతమా ?'

'వలదు ! అది చాల అపాయకరము ! రమేశబాబూ !'

'అట నెవరైన యుందురనియా నీభయము శాంతా ! నాకివి యన్నియు అలవాటే ! ప్రతిదినము యిట్టి సంఘటనలకు సంసిద్ధుడగ నుండవలసినదే !'

'అటులయిన నేనా వెనుదీయునది ! వారలు ముగ్గురు. మన మిద్దరము. ఎటులయిన సరియే ! రమేశ్ జీ నడువుము.'

'శాంతా ! యీపనికి నీవుగూడ తలపడవలయునా ! వలదు. నీవిటనుండుము. నిన్ను జూచినచో మరుక్షణమే కాల్చివేయుదురు. వచ్చిన కార్యమంతయు భంగమగును. నీవిటనుండియే వేచియుండి నేనొక గంటలో మరలి రానిచో నీకర్తవ్యమునకు గడంగుము.

అంత కొంతమందిరరహస్యమంతయు రమేశునకు విశదపర్చెను.

"శాంతా ! నీవు గుర్తింపబడినచో కార్యమువమ్మగుటయేగాక కష్టములకు గురియగుదుము. నేపోయివచ్చెద ఒకగంటలోరానిచో నీపని నెరవేర్చుకొనుము. మెలకువతో సంచరించవలయును. జాగ్రత్త" యని హెచ్చరించి అజీజ్ గులామ్‌లు ప్రవేశించిన ద్వారమునుండి రమేశబాబు లోనికి ప్రవేశించెను.

ప్రాతఃకాలము సమీపింపనున్నను యింకను చీకటిగనున్నది. చీకటితోడుగ పరిసరమందలి వృక్షసముదాయము ఆకాశము నంతను కప్పిపుచ్చ మార్గమేమియు కానరాకుటలేదు. దైవముకూడరమేశుని కను

కూరి చెనోయన పరిసరమంతయు దట్టమగు పొగమంచుచే నిండి యుండెను. తనరాక పసికట్టుచుండిరేమోయని నలుప్రక్కల కలయజూచి ఎవ్వరు లేకుండుటగాంచి సంతృప్తిమానసుండై భవనముజొచ్చెను.

గృహమంతయు అంధకారబంధురము. కొలదినిమిషము లాచీకటికి తనకన్నుల నలవాటుజేసుకొని తానున్నదొక చిన్నహాలనిగుర్తించెను. అటనుండి చేతగివాల్వరుధరించి ముందుకుసాగెను. బహుశః వారలు పైభాగమునందుందురని ఆ అంధకారమున పైకిబోవుమెట్లు కనుగొని ఎట్లకేలకు మెల్లగ రమేశబాబు పైభాగముజేరి నలుప్రక్కల నొకపరి తన దృష్టుల బోనిచ్చెను. అతిజాగరూకతతో ఏదైన శబ్దము వినవచ్చునేమో యని కొలదిసేపు నిరీక్షించెను. కాని రమేశుని తలంపువ్యర్థమయ్యెను. ఆగదియందు పనిముట్లుతప్ప వేరొండేమియులేవని తెలుసుకొనెను. పిల్లి వలె అడుగులిడుచు ప్రతిద్వారముకడ ఏదోసంభవింపనున్నదను ఆతురతతో ఆగుచొచ్చెను. కాని యెంతకు సవ్వడిలేదు. పరిపరివిధముల ఆతని మానసము తల్లడిల్లజొచ్చెను.

కొలదిదూరమునుండి దీపపువెలుతురు కన్పింపసాగెను. రహస్యప్రదేశ మదియేయని గ్రహించి రమేశుడు మెల్లన రెండుమూడు గజములాప్రక్కకు నడచెను. అంత కొలదిగ మాటలసవ్వడి వినవచ్చెను. కంఠధ్వనులబట్టి అందు అలీకి గులామలీరువురుకాక వేరొక నూతనవ్యక్తి గూడ నుండెనని తెలుసుకొనెను. ఆనూతనవ్యక్తి యెవరో రమేశునకు దెలియలేదు. సంభాషణవినుతలంపున ద్వారము జేరుసరికి లోనుండి గ్లాసులు పగిలిన చప్పుడు బుస్సుమనుచు సీసాకార్కుదీసిన ధ్వని వినబడెను. రమేశుడది విని వారలు తప్ప త్రాగుచు గుమరచి ఆనందమున మునింగియుండిరని గ్రహించి యింకను త్రాగవలసినదే యని తనలో తాననుకొనెను. కాని రమేశుని ఆశలన్నియు నిరాశలయ్యెను.

అటుల సుమారొక గంటకాలము గడచినది. రమేశుడు వారల సంభాషణనుబట్టి వారల నాయకుని రాకకై యెదురు చూచుచున్నారని గ్రహించెను.

ఇంతలో కఠినముగ పల్కుచు ప్రశ్నించెడి నూతనకంఠధ్వని వినెను. తానటులుండగనే వేరొకనూతనవ్యక్తి అటకుజేరుటజూడ బహుశః నాయకునివద్దనుండివచ్చిన వార్తాహారుడని తలంచెను. ఆతడేమిచెప్పెనో లేక బయట యెవ్వరైన తమందరను కనిపెట్టుచుండిరనికాని తమరహస్య సంభాషణ వినుచుండిరనిగాని పసికట్టిరో లేక అనుమానించిరో ఆమరుక్షణముననే రమేశున కిరుప్రక్కలనుండి మనుజులపదసవ్వడి వినవచ్చెను. ఆధ్వని తనస్థైపునకే సమీపించుటగాంచి తప్పక వారు తనరాకతెలుసుకొని యుందురని రమేశుడు గ్రహించెను. ఇరుప్రక్కలనుండి చుట్టుముట్టుచున్నారే! ఏమిచేయునది? కృతనిశ్చయుడవుచుండగనే రమేశుని కుడి యెడమవైపులనుండి కాంతివంతమగు చేతిదీపములు రమేశునిపై ప్రకాశింపజేయబడెను. ఆకస్మికముగ నింతలో నాయకుడరుదెంచుచునిపల్కుటయు వెంటనే అతడు రమేశునిపై నురుకుటయు జరిగెను.

రమేశుడింతట ఆపాతకుడరుదెంచుచుండుటలో నిశితఖడ్గమును బిగించి సిద్ధముగ నుండెను. అటుల రమేశునిపై బహుజనులు జాలముగ పోరాడమొదలిడెను. యిరువురకు గాయములుదగుల అంగములనుండి రుధిరముస్రవించుచుండెను. పోరున రమేశుడు అతని మెడబట్టి నేర్పుగ క్రిందపడద్రొక్కి చేతినున్న పిస్తలులాగ ప్రయత్నించెను. అటుల పెనుగులాటలో అతడు ప్రేల్చిన గుండు వ్యర్థమగుటయేగాక అతనిపాదముకూడ గాయపడెను. వేరొకగుండు రమేశుని భుజముపైతగుల గాయపడెను. ఆదృశ్యముగాంచి అసఫజామిత్రుని సహాయార్థము పోరాటమునకు తలపడుచుంతలో రమేశుడు అతని పిస్తలుతో అసఫజానుని నిరాయుధునిజేయ చేతినున్న రివాల్వరు దూరమున బడెను. వెంటనే వేరొకమారు ప్రేల్చ కాల్పుకు తగుల బాధతో

అచేతనుడై పడెను. అటుల అజీజ్, అసఫా లిరువురును ఒకరిపై నొకరు మెట్లపై దొర్లుచు, తనకు తగిలిన గాయము కట్టుకట్టుకొను రమేశుని, క్రోధమున అజీజ్ కాలుపట్టుకొని లాగ రమేశు డంత తూలుచు వారలపై బడెను. రమేశు డటుల మధ్యనున్న ఖాళీప్రదేశమునపడెను. రమేశుని శరీరమున కొంతభాగము మెట్లసందులో పడనుండెను. రమేశుడు మెట్లకు వేరొకప్రక్కనున్న అగాధములో పడనుండెను. రమేశుడు మెట్లకు వేరొకప్రక్కనున్న పంచను పట్టుకొనెను. రమేశునకు అజీజ్ అసఫజులను చంప నిష్టములేదు. వారలు లేనిచో నిజసంగతి తెలియదని తలచి ఎటులయిన వారిని రక్షించి వారలనుండి రహస్యము వెల్లడిబరచ ప్రయత్నించెను. తన మడమ పట్టుకొని అజీజును, అజీజ్ కాలుపట్టుకొని అసఫజాయును అటుల గాలిలో నిరాధారులై వ్రేలాడుచుండిరి. రమేశుడు పట్టువదలెనా ముగ్గురకు బ్రతుకుపై ఆశలేదు. తన బలమునంత నుపయోగించి పైకి వచ్చునట్లు శరీరము నూపమనెను. లేనిచో వారలకు వేరు దారిలేదని పల్కెను.రమేశుడు చెప్పిన చొప్పున అజీజు, అసఫాలు ఊపిరి బిగబట్టి సిద్ధముగనుండిరి. అంత రమేశుడు అజీజును తన ఎడమ ప్రక్కకు త్రిప్పి మెట్లపైకి వచ్చునట్లు చేయదలచెను.

గదియంతయు చీకటి పాపము రమేశునిచేతినుండిపడిన టార్చినుండి మాత్రము కొలదివెలుతురు యిచ్చుచుండెను. వారటుల ఊగుటలో ఒకరినొకరుఢీకొన అసఫజాపట్టువదలి క్రిందభాగమునబడెను. నుదుటిపై బలమగుగాయము తగిలెను. స్మృతివిహీనుడై రొజుచు తనకు తగిలినను అజీజ్ సురక్షితము మెట్లపై జేరునని తలచెను. అతనికిగూడ అసఫజాగతి యేపట్టును. కాని తలవనితలంపుగ రక్షింపబడెను. దీపపువెలుతురు కన్పడెను. ఆవైపుపోనుద్యుక్తుడవునంతలో గందరగోళముతోకూడిన వ్యక్తుల సంభాషణలు, పదములధ్వని వినవచ్చెను. ఏమిటదియని ఆలోచించునంతలో తనవైపుకే వారందరు వచ్చుచుండుటజూచెను. ఆలోచనలకు

మయముకాదని కార్యమునకు గడుగనవలయునని తలచి రామున్న సం ఘటన యెదురొక్కన సంసిద్ధుడగుచుండెను.

అటులానూతనవ్యక్తి కడునేర్పునపడిపోవు అజీజ్‌ను పట్టుకొని సేదదీర్ప ఆతడు కన్నులువిప్పిజూడ తననాయకుడు. అంత నతడదరిపడి భయమున వణకుచు నోటమాటరాక తడబడుచు 'హు...జూ...ర్ మా...రె...ట్లు......'అని ఒకపెద్ద వెర్రికేకవేసెను.

'అజీజ్ ! ఏమది ? ప్రలాపములుమానుము. జరిగినవిషయమేమి? ఇకజరుగవలసినదేమి ! త్వరగజెప్పుము.

ఆసఫజా పాపము ఆతనికి తగిలిన గాయమునుండి రుధిరము స్రవించ స్మృతివిహీనుడై పడియుండెను. యింకను తెలివొందలేదు.

'ఎవరు ? ఏమో ! డిటెక్టివ్ రమేశబాబూ !' అని తనచేతనున్న రివాల్వరు రమేశునిపై గురిజూచెను.

రమేశుడదిజూచి పోరాటమున నెన రివాల్వరు పోగొట్టుకొన్నందు లకు చింతిల్లెను. 'అవును. నేనే ! ఏమయిన నేమిలాభము. ప్రస్తుతము నీదయకు పాత్రుడనై యున్నాను కాని......'

'కాని ? కాకపోయిన నీవు చేయునదేమి ? రమేశ్ ! టక్కరి యెత్తులు యికపనిచేయవు. చేతిక్కితివి. యింకెక్కడికి కేగెదవు' అని గర్జించిపల్కెను.

"నీ యిష్టమువచ్చినట్లు చేయగలవు. నీవశుడను. దేనికైనను సమయము రావలెను. గర్వపడకుము".

"నాయిష్టమువచ్చినటులా ? ఒకనిధమునగాదు. ఇది నా అదృ ష్టము నీవిట్లు సులభముగ చేజిక్కుట ! ఆహా నేడెంతసుదినము. రమేశ్ ! యిక నా కృత్యములేమి ? యిక ఎవ్వరివిషయములందు అనావశ్యకముగ ప్రవేశము కల్పించుకొనుటకు నీకదియే కడపటిసారి. నీ చర్యల కశిక్ష తగి యున్నదనుచు రివాల్వరుకు ప్రయత్నించెను.

అప్పుడే తెలివిగాంచిన అసఫజా "హుజూర్! వలదు. డిటెక్టివ రమేశబాబా ! ఎవరైననేమి ? నన్ను సులభముగ అంతమొందింప వీలగు

సమయమున ఆ కూపమున బడకుండ కాపాడిన మనుజుని యింత క్రూర ముగ చంపుట న్యాయమా!” అని బ్రతిమాలుచు పల్కెను.

“ఏమి? చంపగూడదా? నీవా నాకుబోధించునది తులువా!” యని వానినొక ప్రక్కకు బడునట్లుత్రోసి ఒకటి... రెండు... అనుచు అనఘజా లాగుటతో క్రిందబడిన రివాల్వరుకై ప్రయత్నింపబోయెను. కాని లాభము లేకపోయెను. సమయము మించినది. ఆ నూతనవ్యక్తి రివాల్వరు అందుకొనబోవునంతలో వేరొకటి అతనికి అయిదారడుగుల దూరమునుండి శిరమునకు గురిజూడబడుచుండుట గాంచెను. ఆ నూతన వ్యక్తి ఎవరు?

ఆవ్యక్తి ‘అమీర్‌ఖాన్! ప్రయత్నము మానుము. లేనిచో యిటులే ప్రేల్చెద’ నని కోపఘూర్ణితధ్వని పల్కెను.

ఎదుర్కొనుటకైన బలములేక నడు నీరసస్థితియందుండి గాయ బాధచే సరియయిన తెలివిలేకయున్న రమేశుడు యిది గుర్తింపలేదు. ఆవ్యక్తి పమనిపల్కినది. అమీర్ ఖాన్ కదా! ప్రసేనుబాబు హంతకుడా! యిట్టి ఆపత్సమయమున అరుదెంచిన ఆనూతనవ్యక్తి ఎవరు? ఆకారమును బట్టి ఆచీకటిలో పురుషుడని తెలుసుకొనెను. రహస్యమంతయు బయట పడినది. అమీర్‌ఖాన్! ఎంతటి సాహసుడు. యీతడే వీరందరికి నాయకుడై యుండెను. రమేశుడువెటనే అతనిస్థబడి చేతులకు సంకెళ్లు తగిలించవలెనని తొందరపడెను. కాని బలహీనతచే కదలలేకపోయెను. రమేశుడెంత ఆలోచించినను ఆనూతనవ్యక్తి ఎవరో తెలియుటలేదు. ఆకారముజూడ పురుషుడు. కంఠధ్వని తన కిదివరకు పరిచితమైనదే! పురుషకంఠధ్వనికాదని రమేశునకు అనుమానము కల్గెను. శాంత కాదు గదా! ఏమో తొందరయేల!

ఆ నూతనవ్యక్తి రివాల్వరు అటులే ఖాన్‌వైపు గురిజూచుచు వేరొకచేతితో టార్చి రమేశునిపై ప్రకాశింపజేయ ఆవెలుతురున రమేశు డేమి గుర్తించెనో ఆవ్యక్తిచేసిన సంజ్ఞను ప్రతిగ రమేశబాబు నోటినుండి

అప్రయత్నముగ 'శాంతా! నీవా! ఎటులొచ్చితి' వను పల్కులు వెలువడెను.

మరుక్షణమే ఆమెచేతనున్న రివాల్వరు అలక్ష్యముజేసి త్వరితగతి ఆమెపై కిబోయిరి. వెంటనే శాంత నొకసారి తన ఆయుధమునకు పనిచెప్ప 'ఢాం! ఢాం!' అను శబ్దము ముమ్మారు భవనమంతయు మారు మ్రోగుటయు అజీజ్ 'అయ్యో!' అనుచు నేలకొరుగుటయు జరిగెను. అజీజ్ పడుటగాంచి అసఫ్, గులామ్ లొకవైపు ఖాన్ ఒకవైపు మీదికిరాగ అప్పుడే కొంతవడి సేదదీరిన రమేశబాబు వెంటనే తన రివాల్వ రుపయోగించెను. శాంతా రమేశుల రివాల్వర్లనుండి 'ఢాం! ఢాం' అను గుండ్లశబ్దములతో భవనమంతయు అల్లకల్లోలముగ నుండెను. పోరాటమున అసఫ్, గులామ్ లిరువురు గాయపడి మూల్గుచు క్రింద బడిరి. పాపము రమేశుని పాటిగాయమింకను మానలేదు. మరల వేరొకటి నుదుటిపై తగిలెను. శాంతప్రయత్నములు లాభములేకపోయెను. ఎను బోతువలె ఖాన్ 'శాంతా! ఆరివాల్వరు పారవేయుము. ప్రమాదమున అదిప్రేలును. నాకు దెబ్బతగులును. నే గాయపడుట నీకిష్టమా? చెప్పు' మనుచు మోహాంధుడై ఆమెపై లంఘించి నొక త్రుటిలో ఆమెను నిరాయుధనుజేసి తన ఆజానుబాహువులచే శాంతను కౌగిలింప బోయెను.

ఖాన్ బారినుండి తప్పించుకొని శాంత సన్నని యిరుకైన చీకటి మార్గమువెంబడి పరువెత్తసాగెను. అమీర్ ఖాన్ వెనువెంటనే వెంబడించెను. ముందు శాంత వెనుక ఖాన్ పరుగిడుచు కొలదిదూరముననున్న తలుపులు జేరగిలవేయబడిన నొకగదిముంగటకువచ్చుసరికి ఖాన్ ఆమెను పట్టుకొనెను.

'శాంతా! ఈక్షణముతో నీపనిసరి పాపి! వంచకురాలా! చచ్చితివా'యని రౌద్రాకారుడై లేడిపై లంఘించు వ్యాఘ్రమువలె శాంతపై కలియబడెను.

అటుల ఖాన్ శాంతను పట్టుకొని పెనుగులాడుచుండ తటాలున గదితలుపులు బ్రద్దలగుటయు అందుండి చావసిద్ధముగ నున్నాడా యను నట్టి యువకుడొకడు కడుసాహసమున ఖాన్‌పై లంఘించి నొక్కిపెట్టున నతని పిడికిటతోఁపొడిచి చేతనున్న యినుపతలుపు కమ్మితో ఖాన్‌శిర ముపై కొట్ట తూలుచు నేలకొరిగెను.

"తగినశాస్తి జరిగిన" దనుచు అన్నపానీయములేని ఆయువకుడు నీరసముతో ఖానుపై కొరిగెను.

కొంతసేపటికే మూర్ఛనుండి స్మృహజెందిన శాంత తనకు సమీపమున ఖాన్ వేరొక నూతనవ్యక్తి పడియుండుటగాంచి రమేశబాబును వెదకబయలుదేరెను.

అంతలో రమేశబాబు 'శాంతా! శాంతా!' యని పిలుచుచు అక్కడకుజేరి అచ్చటనే పడియున్న నూతనవ్యక్తినిగాంచి 'ఏమి? రవీం దుడా?' అని హాశ్చర్యమున వానిజేరి తనజేబునందలి పెట్టెదీసి అందలి సీసాదీసి నాసికారంధ్రములకడనిడ రవీంద్రుడు తెలివొంది తనయజమాని రమేశబాబుచే సపర్యబొందుచుండుటగాంచి 'రమేశ్‌జీ! మీరా? ఇక్క డనేయుంటిరా?' అని ఆతురతతో పల్కెను.

'రవీంద్రా! ఏమి యీఆకారము.'

'రమేశ్‌జీ అబ్బా! అన్నపానీయములులేక బలహీనముగ నుం టిని లేనిచో ఆతనిని......అయినను మీరివాల్వరొకపరి యిటుయిచ్చిన యిప్పుడే...' అని నీరసమున కన్నులుమూసెను.

అంతరమేశుడు శాంతనుద్దేశించి 'శాంతా! ఈతడే నాసహచరు డు రవీంద్రుడు.'

'రమేశబాబూ! సమయమునకు రక్షించినాడు. లేనిచో నేనా హంతకునిచేతిలో ప్రాణముఃబాసియుందును. రవీంద్రబాబూ! నీకు నా ధన్యవాదములు.'

'శాంతా! ఎంతమాట! ఇంతకు నేచేసినదేమి?' అంతకు ఆ దయామయుడేకలడు.'

అటులశాంత రవీంద్రునకు సపర్యలుచేయుచుండ రమేశబాబు ఖానున కరదండములు తగిలించెను.

ఇంతలో అమీర్ ఖాన్ తెలివిగాంచి రమేశ రవీంద్రులగాంచి 'అజీజ్, ఆసఫ్, రండు యిదిగో రమేశ్, రవీంద్రులు ఆలోచించకండు. శాంతకూడ యిచ్చటనే యున్నది. బంధింపుడు. త్వరగరండు' అని కేక లిడ మొదలిడెను. ఆతనిఆజ్ఞలను నిర్వర్తించువారేరి. అందరు అప్పుడే యీతనిరాకకై పరలోకమున వేచియున్నారని పాపము! అమీర్ ఖాన్ కు తెలియదు. తనచేతుల కరదండములుగాంచి కోపమున రమేశుని గాంచి 'రమేశ్! నన్ను నిర్బంధించుటకు నీకేమి అధికారముగలదు. ఏ తప్పిదముక్రింద బంధింతువు' అనిపల్కెను.

'నిన్ను బంధించుటకు నేరములుగూడ గావలయునా? లెక్కలే నన్నిగలవు. నన్ను చంప యత్నించుటయే నేరము. ఇక చాలునా? శాంతా! 'యిదిగో' యని జేబునుండి పోలీసు విజిల్ దీసి వెలుపలికిబోయి యిది ఊదుము. రక్షకభటు లరుదెంతురు. వారలవెంటగొనిరమ్మని చెప్పిపంపెను.

కొలదిసేపటిలో శాంత నలుగురు రక్షకభటులు ఒకసార్జెంటుతో ప్రవేశించెను.

అంత సార్జెంటు రెజినాల్డు రమేశబాబునుగాంచి 'హల్లో! రమేశ బాబు! గుడ్ మార్నింగు!

'వెరీ గుడ్ మార్నింగు! మిస్టర్ రెజినాల్డ్' రమేశబాబు కరస్పర్శ లానంతరము రెజినాల్డునకు సంగతియెఱుకపరచి ఖానును కారాగారమున నుంచ వారల కప్పగించ సార్జెంటు రమేశబాబువద్ద సెలవుదీసికొని పోలీ సుస్టేషనుకు బయలుదేరెను.

వారువెడలినవెంటనే రమేశునకు గులామ్ జ్ఞప్తికిరాగా ఆమెకై వెదకెను. ఎక్కడలేనందున పోరాటముమధ్య అటులదెబ్బతిని పారిపోయి యుండునని తలచెను.

రమేశుడంత శాంతవైపు దిరిగి___

'శాంతా ! సమయమునకు నన్ను రక్షించితివి. నీవురాకున్న ఖాన్ దారుగారివాల్లవారుకు గురియయి వేరొకలోకముజేరి యుండెడివాడను. నీ ఋణ మెటులతీర్తును.

'ఇంతకు నేనేమిచేసితిని. ఏదో సమయమునకు నన్నా భగవంతుడే పంపినాడు. మిమ్ము నన్నును రక్షించినదీ రవీంద్రబాబు !'

రమేశబాబూ ! నేను రక్షించున దేమి ? వనవిహార్ జేరులతోడనే కారుదిగి ఎవ్వరుచూడకుండ లోనికి ప్రవేశించితిని. ప్రవేశించగనే వారిది గనిపెట్టి నన్నొకగదియందు బంధించిరి. ఆగదితలుపు రోజు బంధింపబడెడిది. ఏలనో ప్రతిదినము ద్వారముబంధించు పహరావాడు యీనాడు మరచెను. లేనిచో శాంతనటుల రక్షింపగల్గెడివాడనుగాను.' అని తనకథ చెప్పెను.

'రవీంద్రా ! వారలందరు తప్పత్రాగి ఒడలుమరచి ఆనందమున యుండిరి. కవాటము బంధింపబడకుండుటకు కారణ మదియే!'

'రమేశ్ జీ ! యిన్ని దినములనుండి మీవార్త తెలియకపోవుటయు ఆతంతివార్త వచ్చుటయు యిన్నికష్టములకు లోనవజేసినవి.'

'కార్య భారముచే నీమాటయే మరచితిని ! వేరేమియులేదు.'

'రహీమ్ ఆరోగ్యవంతుడై నాడా ?'

'కొలదిగ ఆరోగ్యముపొందినాడు. యింకను నడువ శక్తిచాలదు'

రమేశ రవీంద్రులకేమి సంభవించెనో యనియు, రహీమ్ సందర్భమున తనకేమి ముప్పు వాటిల్లునో యని ప్రాణము లరచేత నిడికొని నిరీక్షించుచున్న యజమాని వీరల రాకచే విచారముపీడెను.

'భూపతిరాయ్ ! ఎటులున్నాడు రహీమ్?'

'రమేశబాబూ ! సురక్షితముగా నున్నాడు. బాగుగా మాట్లాడగల్గుచున్నాడు.'

'ఏమటులుంటిరి ?'

‘ఏమున్నది. యీగోడవలో నాపై ఏమివచ్చునోయని నాప్రాణములు రవీంద్రబాబు వెడలినప్పటినుండి కొట్టుకొనుచున్నవి. దానికి తోడు యీహంతకబృందములోని రహీమ్ ఒకడు’

‘ఏమయిన పారిపోవుటకుగాని పోనుచేయుటకుగాని ప్రయత్నించెనా ?’

‘లేదు. లేవలేడుగా ! లేనిచో నన్ను వంచించి పలాయితుడయ్యెడివాడేమో ! మీరుమలిపిని మీకు నప్పగించితిని. యిక నాబాధ్యత దీరిన’ దనుచు తనభయము వెల్లడించెను.

అంత శాంతరాయ్‌గారు ! మంచిధైర్యవంతులే ! అనగా అందరు పక్కునననవ్విరి.

మరునాడు 10 గంటలయ్యెను. రవీంద్రశాంతారమేశులు తమ భోజనాదుల ముగించిరి.

రమేశబాబు తనదైరీ రికార్డుచేతగొని వేళసమీపించెనని కారుపై రహీమ్‌ను దీసుకొని న్యాయస్థానమునకు పయనమయ్యెను.

ఉ ప సం హా ర ము.

అప్పుడే 11 గంటలయ్యెను. కలకత్తా హైకోర్టునందంతయు చాల హడావిడిగనుండెను. హంతకుడు, చోరశిఖామణియగు అమీర్ ఖాన్ పట్టుబడి, విచారింపబడునని తెలసి జనసమూహములు తండోపతండములుగా విచారణ వినకుతూహలురై అరుదెంచిరి. న్యాయాధికారి అప్పుడేవచ్చి తన స్థానమునలంకరించెను. కోర్టుహాలంతయు నిశ్శబ్దముగనుండెను. ఇంతలో బయట కారుఆగినశబ్దమవ సార్జెంటు రెజినాల్డుయిన స్పెక్టరు క్రిప్సు రమేశబాబునాహ్వానింప ఎదురేగి తోడ్కొనివచ్చిరి.

కేసువిచారణ ప్రారంభమయ్యెను. అమీర్‌ఖాన్ రహీమ్ వచ్చుట జూచుటతోడనే హతాశుడయ్యెను. తనవలననే ఆతడుగూడ శిక్షకు గురియైనను కోపమున నిజసంగతియంతయు బయటబెట్టునని భయపడెను. రమేశబాబు రికార్డువల్లను, రహీమ్‌సాక్ష్యమువల్లను అమీర్‌ఖాన్‌పై

నేరము అధికమయ్యెను. ఖాన్ బలవంతముననే రహీ[illegible]ద్యమ మున వ్యవహరించెననితలచి న్యాయాధికారి రహీంమేనకు మూడేండ్లు కఠినకారాగారవాసశిక్షయును, హంతకుడు స్త్రీలపాలిటి కంటకుడగు అమీర్ ఖాన్‌నకు ఉరిశిక్షయు విధించెను.

పత్తేదారు రమేశబాబు ప్రవీణతకు, పట్టుదలకు, విద్యావినయసంపత్తికి, అపరాధపరిశోధనావిషయములగల నేర్పునకు ప్రభుత్వమువారు అందమగు నగిషీగల సువర్ణమయపాత్రను, రెండువేలరూప్యములను రవీంద్రునకు రజితపాత్రను, వేయిరూప్యములనిచ్చి గౌరవించిరి. పత్తేదారు రమేశబాబు తనపని ముగిసినవెంటనే న్యాయస్థానమునువీడి పార్కువీధినందలి శాంతారవీంద్రులతో తనగృహముజేరెను.

ఉదయము 10 గంట లయ్యెను. హైకోర్టు ప్రధానన్యాయమూర్తి రక్షకభటశాఖయినస్పెక్టరు జనరల్, కలెక్టరు మొదలగు ఉన్నతోద్యోగు లందరువచ్చిరి. అందరిసమక్షమున శాంతా రమేశులకు అత్యంతవైభవ మున వివాహము ముగిసెను. వివాహసందర్భమున పలువురు రమేశబాబు నకు అనేకవిధములయిన బహుమతులు, కట్నములు చదివించిరి. వివాహా నంతరము గొప్ప విందు జరిగెను. విందానంతరము రమేశబాబువద్ద సెలవుగైకొని ఎవరితావులకు వారేగిరి. యెంతయో శోభాయమానముగ నుండెను.

వెనుకనుండి 'హేండ్సప్' అనుమాట వినబడ తటాలున లేచి జూడ రమేశబాబు అంత శాంత 'యిక్కడా మీ డిటెక్టివ్ లీవేనా? గొప్ప సరసులుకాదూ' అని చమత్కారంగా అంది.

'ఓహో! యీ పూలహారమేమిటి! చాల సొగసుగావుందే! దీని ధరించే మన్మధుడెవడో!'

'ఎవరన్నా వారే!' అనుచు శాంత రమేశుని మెడలో హారమువేసి తన్మయానందమున కన్నులుమూసింది. కన్నులు తెరచి చూచేటప్పటికి రమేశబాబు కౌగిటలోవుంది.

కోకిల కుహూ! యని నూతనవధూవరులకు మంగళంపాడింది.

సమాప్తి.